నవంబరు 14
కార్తీక మాసం ప్రారంభం

సంపుటి 2 సంచిక 3 | నవంబరు 2023

# గురువాణి

శ్రీవిద్యా జ్ఞాన పీఠం ఆధ్యాత్మిక మాస పత్రిక



## అంతరార్థము
శ్రీ దేవి ఖడ్గమాల

## గురువాణి
కార్తీకమాసంలో
చేయవలసిన పూజలు

## శ్రీవిద్యా మందిరాలు
శ్రీ సప్తశృంగి దేవి ఆలయం

## శ్రీవిద్యా సాధన
ఇంట్లో విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ఠ

## డిప్రెషన్ నుండి బయటపడే అద్భుత మార్గం



# శ్రీ రుద్ర ధ్యానం

వందే శంభు ముమాపతిం సురగురుం వందే జగత్కారణం
వందే పన్నగ భూషణం మృగధరం వందే పశూనాం పతిమ్,
వందే సూర్య శశాంక వహ్నినయనం వందే ముకుంద ప్రియం
వందే భక్త జనాశ్రయం చ వరదం వందే శివం శంకరమ్

# గురువాణి

విషయ సూచిక

**గురువాణి ఆధ్యాత్మిక మాస పత్రిక**
సంపుటి -2 సంచిక - 3, నవంబరు 2023,
36 పేజీలు

**గురువాణి** డిజిటల్ తెలుగు మాస పత్రిక, శ్రీవిద్య లెర్నింగ్ సెంటర్ వారిచే ముద్రించబడినది.

గురువాణి సమాచార పత్రికను అందరికీ షేర్ చేయడం, యూ ట్యూబ్ ఛానల్ మరియు ఫేస్ బుక్ పేజి లలో చేరడం ద్వారా పీఠం యొక్క కార్యక్రమాలలో మీరు భాగస్వాములు కావచ్చును.

Subscribe Newsletter | Follow on Facebook | Subscribe YouTube

©Srividya Learning Centre

**శ్రీవిద్య లెర్నింగ్ సెంటర్**
#69, 6th Cross Street, Girinagar Phase I,
Bengaluru, K A 560085, India.

srimeru999@gmail.com

+91 8088256632

www.srimeru.org

**ఈ సంచికలో** | **పేజీ**

**కవర్ పేజీ చిత్రము**
పరమ శివుడు

**ధ్యానం**
శ్రీ రుద్ర ధ్యానం 02

**గురువాణి**
కార్తీకమాసంలో చేయవలసిన పూజలు 04

**అంతరార్థము**
శ్రీ దేవి ఖడ్గమాల 06

**శ్రీ విద్యా జ్ఞాన పీఠము సమాచారం** 09

**శ్రీవిద్యా సాధన**
ప్రాణ ప్రతిష్ఠ ఎలా చేసుకోవచ్చును 12

**శ్రీవిద్యా మందిరాలు**
శ్రీ సప్తశృంగి దేవి ఆలయం 15

**నివారణోపాయములు**
డిప్రెషన్ నుండి బయటపడే అద్భుత మార్గం 19

**ప్రశ్నలు – సమాధానములు**
భర్త భార్యకు సువాసిని పూజ చేయవచ్చునా? 23

**సాధకుల అనుభవాలు** 25

**బాలల విభాగము** 27

**రాబోయే కార్యక్రమాలు / జరిగిన కార్యక్రమలు** 29

**కాల నిర్ణయ పట్టిక** 34

**చివరి పేజీ చిత్రము**
కైలాస పర్వతం



# కార్తీకమాసంలో చేయవలసిన పూజలు

శ్రీ మాత్రే నమః

రాబోయే మాసము కార్తిక మాసము. ఇది చీకటి మాసమే కాదు ఆత్మ జ్ఞానాన్ని ఇచ్చే మాసము. శివుడే పరిపాలకుడు. శివుడు ఆత్మ జ్ఞానాన్ని ప్రసాదించేవాడు. జీవుడు నిరంతర భోగాలలో తేలియాడుతూ చీకటిలో పడి కొట్టుకుపోతూ ఒకానొక సమయంలో తాను ఏమి చేస్తున్నాడు తను ఎలాంటి అంధకార జీవనాన్ని గడుపుతున్నాడూ అని వివేచన చేస్తాడు. అప్పుడు అతనిలో మేలుకొలుపు జరుగుతుంది. అజ్ఞానము అనే చీకటిలో జ్ఞాన దీపాన్ని వెలిగించుకుంటాడు.అందుకే ఈ కార్తీకమాసాన్ని దీపాల మాసం అని కూడా చెప్పవచ్చును. అనేక పండుగలు, ముఖ్యంగా మనలోని జ్ఞాన జ్యోతిని వెలిగించే పండుగలు చాలా ఉన్నాయి. అవి ఒక్కొక్కటీ చూద్దాం.

**1.కార్తీక సోమవారాలు**

కార్తీకమాసం అంతా శివునికి విశేషమైనా, ప్రత్యేకించి కార్తీక సోమవారాలలో, శివుడు అభిషేక ప్రియుడు కాబట్టి, రుద్ర నమక చమకాలతో, ఒకసారి(ఏకవారం) లేదా 11సార్లు (ఏకాదశ),పంచామృతాలు, కొబ్బరి నీళ్లు, అనేక ఫల రసాలు, విభూది నీరు, బిల్వపత్రాలు వేసిన నీరు, రుద్రాక్షలు వేసిన నీరు, గంధము కలిపిన నీరు, చెఱకు రసము వంటి విశేష ద్రవ్యాలతో అభిషేక పూజ చేస్తే, ఇహము, పరము కూడా విశేషంగా లభిస్తుంది. అవకాశం ఉన్న వారు, మహన్యాస పూర్వకంగా చేయవచ్చును. లేని వారు లఘు న్యాసం చేసుకోవచ్చును(అభిషేక పూజ అనగా సాధారణంగా చేసే పదహారు ఉపచారాలు, శివ మంత్రం అనగా, ఓం హ్రీం హౌం నమశ్శివాయ అన్న మంత్రంతో చేస్తూ, స్నానం అన్న ఉపచారం దగ్గర, నమక చమకాలతో అభిషేకం చేసి, మిగిలిన ఉపచార పూజలు కొనసాగించాలి.

- **రుద్ర నమక చమకములు ఆడియో ఫైల్**

**2. దీపావళి**

దీపావళికి కొద్ది ముందుగా ఆశ్వయుజ మాసం చివరలో ధన త్రయోదశి వస్తుంది. ఉత్తర భారతంలో అది చాలా పెద్ద పండుగగా జరుపుకుంటారు. ఆరోజు కొద్ది బంగారాన్ని అయినా ప్రతి ఒక్కరూ కొనాలి అనుకుంటారు. నిజానికి దాని వెనుక ఉన్న అంతరార్థం వేరు. బంగారానికి సూర్యునికి అవినాభావ సంబంధం ఉన్నది. సూర్యుడు వెలుగు ప్రసాదిస్తాడు. ఆ వెలుగు జ్ఞానానికి ప్రతీక. అంధకారము వ్యాపించటానికి మునుపే వెలుగును ఇచ్చే దీపాన్ని వెలిగించుకోవాలి. ముసలితనం రావటానికి ముందుగానే ఈ జీవితములో తన కర్తవ్యము ఏమిటి, తాను ఏమి చేశాను, అని ఆత్మ పరిశీలన చేసుకుని జీవితాన్ని అర్థవంతంగా గడపటానికి ధృఢ సంకల్పము చేసుకుని సాగటమే ధనము. త్రయోదశి అనగా పదమూడవ రోజు. “నా జీవితములో ఇప్పటి వరకూ ఏమి జరినదో సరే జరగనీ, ఇక నుండి నా జీవితములోనికి ధనాన్ని నింపుకుంటాను” అని ఆ రోజు సంకల్పము చెయ్యాలి.



ధనత్రయోదశి వెంటనే వచ్చే అమావాస్య యే దీపావళి. దీపావళి అనగానే మనకు దీపాలు పెట్టుకోవటము, తలంటు పోసుకోవటము, టపాకాయలు కాల్చడం, మిఠాయిలు తినడం అందరికీ తెలుసు. ఈ రోజు ఉదయాన్నే తలంటి పోసుకుని, కొత్త బట్టలు కట్టుకుని, మనకు తోచిన పూజ చేసుకుని, సాయంకాలం ఇంటిని దీపాలతో, ముగ్గులతో అలంకరించి, లక్ష్మీదేవి పూజ(ఓం శ్రీం హ్రీం శ్రీం కమలే కమలాలయే ప్రసీద ప్రసీద, శ్రీం హ్రీం శ్రీం ఓం మహాలక్ష్మ్యై నమః అనే మంత్రముతో 16 ఉపచారాల పూజ) ను విశేషంగా చేయాలి. తరువాత గోంగూర కాడలను నూనెలో ముంచిన దీపపు వత్తులకు కట్టి వాటిని వెలిగించి, మూడుసార్లు ప్రదక్షిణంగా తిప్పి, నేలకు కొడుతూ, "దిబ్బూ దిబ్బూ దీపావళి, మళ్ళీ వచ్చే నాగుల చవితి" అని చెప్పాలి. దీనివలన, ఆ సంవత్సరంలో ఉన్న చెడు యావత్తూ పోతుందని నమ్మకం. ముఖ్యంగా చిన్నపిల్లలకు చాలా మంచి చేస్తుంది.

తరువాత, దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ వలన వచ్చిన ఆనందానికి ప్రతీకగా టపాకాయలు కాలుస్తారు. ఇక్కడ కూడా వీటికోసం ఎక్కువగా ఖర్చు పెట్టకుండా, కేవలము ప్రతీకగా మాత్రమే కాలిస్తే, ధనాన్ని సద్వినియోగపరుచుకున్నట్లు అవుతుంది.

### 3. నాగుల చవితి

ఈ రోజు పాము పుట్ట దగ్గరకు వెళ్లి, అందులో ఉన్న నాగదేవతకు పూజ చేస్తున్న భావనతో, ఆ పుట్టకు పదహారు ఉపచారాల పూజ చేసి, నువ్వులతో చేసే ప్రత్యేక పదార్థం – చిమ్మిలి ని నైవేద్యం పెట్టి, ఆ పుట్ట మన్ను కొంత తీసి, చెవికి పెట్టుకోవడం వలన, కర్ణ సంబంధమైన రోగాలు రావని నమ్మకం.

### 4. కార్తీక పౌర్ణమి

చంద్రుని పుట్టిన రోజు అయిన ఈ రోజు విశేషంగా చంద్రుని పూజ చేయాలి. వెన్నెల పడే చోట ఒక వెండి గ్లాసులో పాలు తీసుకుని, అందులో కొంచెం తేనె, కొంచెం పచ్చ కర్పూరం కలిపి, చంద్రుని వెన్నెల పడే చోట ఆ గ్లాసుని ఉంచి, లలితా సహస్రనామము లేదా విష్ణు సహస్రనామము చదివి, ఆ పాలను చంద్రునికి నివేదన చేసి, ప్రసాదముగా తీసుకుంటే, ఆత్మ న్యూనతా భావము తొలగిపోయి, అశేష చైతన్య శక్తి లభిస్తుంది.

శ్రీ మాత్రే నమః

గురువాణి

అంతరార్థము





# శ్రీ దేవి ఖడ్గమాల

గురువాణి 06
నవంబరు 2023

# వందే పుస్తకపాశమంకుశధరాం

(భాగము 3)

ఇక్కడ వర్ణన చాలా అందంగా ఉంటుంది. మొదటిది పుస్తకం - పుస్తకం జ్ఞానాన్ని సూచిస్తుంది. మన జీవితం ఒక పుస్తకం. ఉపనిషత్తులు, వేదాలు లేదా పురాణాలను అనుసరించడానికి బదులుగా మీ స్వంత జీవితాన్ని ఉపనిషత్తుగా చదవండి. "నేను మీ జీవితంలో ప్రతి క్షణంలో, ప్రతి అనుభవంలో ఉన్నాను అని గుర్తించి ఎల్లప్పుడూ నా సాన్నిధ్యంలో ఉండండి" అని అమ్మవారు చెబుతున్నారు. వేదాలు లేదా ఉపనిషత్తులు తెలుసుకోవడం చాలా మంచిది. కానీ, దానితో పాటు మన జీవితం మనకు తెలిస్తే, ప్రపంచమే మన గ్రంథాలయం అవుతుంది. ప్రతీ జీవి మనకు ఒక పుస్తకమే అని తెలుసుకుంటే, వాని జీవితాలు మనకు పాఠాలు అవుతాయి.

మన జీవితం కూడా ఒక పుస్తకమే! మనం మన జీవితం నుండి మరియు మన చుట్టూ ఉన్న వ్యక్తుల యొక్క జీవితాల నుండి చాలా నేర్చుకోవచ్చు. కొన్ని పుస్తకాలు ఏమి చేయకూడదో చెబుతాయి. కొన్ని పుస్తకాలు ఏమి చేయాలో చెబుతాయి. మన జీవితం ఏమి చేయకూడదో, ఏమి చెయ్యాలో అనే దానితో సంబంధం లేకుండా తటస్థంగా ఉండాలి, ఇది మనకు అమ్మవారు చెప్పాలనుకున్న జ్ఞానం.

పుస్తక పాశమంకుశధరామ్ - ఇటువంటి ఆలోచనతో పుస్తకాన్ని చూస్తే, పుస్తకం అనేది అత్యున్నతమైన జ్ఞానం. అలాగే పాశం ధరించి అమ్మవారు ఈ జగత్తుని నడిపిస్తుంది.

## పాశ-నిబంధనల బంధం

లోల ముక్తా ఫలాన్వితా. అందరిలో ఎవరూ ముముక్షు(వు)లు కారు. ఎవరూ లోల కాదు, అందరూ ముక్తాలే(ముక్తులే). అందరూ ముక్తులైనప్పుడు ప్రవచనం ఉండదు; టీవీ లేదు; ఖడ్గమాల ప్రవచనం లేదు; అందరూ ముక్తులు కాబట్టి ఎవరూ ఏమీ నేర్చుకోవాల్సిన అవసరం లేదు. కాబట్టి సృష్టి కూడా ఉండదు. ఒక్కసారి సృష్టి లేకపోతే ప్రపంచం అంతం అవుతుంది కాబట్టి, అమ్మ, అభిరుచి అని పిలువబడే ఆయుధాన్ని, అనగా పాశమును, ఉపయోగిస్తుంది. పాశం అంటే అభిరుచి. దీని కారణంగానే మనం మన కుటుంబం పట్ల మక్కువతో ఉన్నాము, మనం మన ఉద్యోగం పట్ల మక్కువ కలిగి ఉన్నాము, మనం మన పట్ల మక్కువ కలిగి ఉన్నాము. మనం చాలా విషయాల పట్ల మక్కువ కలిగి ఉన్నాము.

మరణ సమయంలో, యమ ధర్మరాజు నల్ల పాశం పట్టుకుని వస్తాడని మనం అనేక పుస్తకాలలో చదువుకున్నాము.ఇది పాత కాలంలో మనకు ఉన్న అవగాహన. ఈ రోజుల్లో యమ ధర్మరాజు పని చాలా సులభం, మనం ప్రతిరోజూ, లోపలికి మరియు బయటకి మన పాశాలను మనమే కట్టుకుంటున్నాము . అతను వచ్చి, తన వేలిని విదిలించినప్పుడు - మనము చనిపోతాము.

పాశం అనే బంధాన్ని విచ్ఛిన్నం చేయడం చాలా కష్టం. “మనం ఒక నియమాన్ని రూపొందించడానికి ధైర్యం ఉన్నట్లే, ఆ నియమాన్ని ఉల్లంఘించడానికి కూడా ధైర్యం కలిగి ఉండాలి” అని పరమగురువు గారు చెబుతూ ఉండేవారు. మనకు ఒక నియమం రూపొందించడానికి ధైర్యం ఉంది; కానీ రూపొందించిన నియమాన్ని ఉల్లంఘించే ధైర్యం మనకు లేదు. మనో ధర్మాలపై నియమాలు రూపొందించబడ్డాయి. కాబట్టి, మనం కొన్ని నియమాలను అనుసరిస్తాము, కానీ ఆ నియమాలు మనకు అడ్డంకిగా మారకుండా చూసుకుంటాము. ఇక్కడే పాశం వస్తుంది.

మన స్వంత సాధన నియమాలు మన శాంతికి అడ్డంకిగా మారవచ్చు, అందుకే మనం వాటిని పరిశీలన చేయాలి. పాశం ఒక ఉచ్చు. అష్ట పాశాలు ఉన్నాయి. అందుకే సాధారణంగా అష్ట లక్ష్ములను ప్రార్థిస్తాం. మళ్ళీ అష్ట లక్ష్ములను

మనం గజలక్ష్మి, ధాన్యలక్ష్మి, ధనలక్ష్మి, వీర లక్ష్మి, సంతాన లక్ష్మి మొదలైన వారిగా వర్గీకరిస్తాము, ఈ రూపాలూ ఉన్నాయి.

అయితే అసలైన అష్ట లక్ష్ములు మనం అష్ట పాశాలు గ్రహించేలా చేసి, ఆ పాశాల నుండి విముక్తి పొందదానికి సహాయపడతారు. మనము మన జాతి పట్ల మక్కువ కలిగి ఉన్నాము, లింగ గుర్తింపు పట్ల మరియు చాలా ఇతర విషయాలు మనల్ని కట్టిపడేస్తున్నాయి.

మనము ఆమ్మను ప్రశ్నించలేము. ఆమే మనలో తీవ్ర భావావేశం సృష్టిస్తుంది. మన భావావేశం తీవ్రంగా మారితే, ఆమె తన అంకుశంతో మనలని పొడుస్తుంది "ఏయ్, మీరు అటు వెళ్లకూడదు, మీరు నా గురించి ఆలోచించాలి, మీరు ఎల్లప్పుడూ మోక్షం గురించి ఆలోచించాలి, మరియు మీరు అక్కడికి ఎందుకు వెళ్తున్నారు?" అని అమ్మ మనని ప్రశ్నిస్తే, "అమ్మా! మీరే నన్ను ఈ పాశంతో బంధించారు, మీరే నాపై అంకుశాన్ని ప్రయోగిస్తున్నారు" అని మనం ఆమెను ప్రశ్నించలేము. మనం ఏమీ చేయలేము. అమ్మే మనం బాహ్య ప్రపంచాన్ని చూసేలా చేస్తుంది. మనం బాహ్య ప్రపంచంతో జతకట్టినప్పుడు, అది నిజం కాదని మనకు అర్థమయ్యేలా ఆమె తన అంకుశంతో మనల్ని పొడుస్తుంది. తద్వారా మనం మోక్షం వైపు దృష్టిని పెట్టడానికి కృషి చేస్తాము.

ధర్మాధర్మ వివర్జితా. అనగా, అమ్మకు ఎటువంటి నియమం లేదు. ఆమె 35 ఏళ్ల యువకుడిని చంపగలదు మరియు 98 ఏళ్ల వ్యక్తిని అన్ని వ్యాధులతో మంచం మీద ఉంచగలదు. ఎవరూ ఆమె నిర్ణయాన్ని ప్రశ్నించలేరు. ఆమె అనుసరించే ఒక నియమం ఉంది - కర్మ.

కాబట్టి అంకుశం మనల్ని చంపే ఆయుధంగా అర్థం చేసుకోకూడదు. ఒక జీవుడు భ్రాంతిలో ఉండి, సక్రమ మార్గాన్ని వదిలి తిరుగుతుంటే, ఆమె అంకుశం పెట్టి పొడుస్తుంది, ఆ అంకుశం మధ్యలో ఉన్న చువ్వ లేదా ఊచలో అమృతం చుక్క ఉంటుంది, జ్ఞానం యొక్క అమృతం. అది ఒక ఇంజెక్షన్ లాంటిది, కరోనా కాలంలో టీకా లాంటిది. కాబట్టి, ఆమె ఈ అమృతం అనే టీకా వేసి జీవులకు రక్షణ కల్పిస్తుంది. రాక్షసులందరూ ఆమె చేత చంపబడ్డారు. ఇది రాక్షసుడిని ఒక రూపంగా చంపడం కాదు, వారిలోని రాక్షసత్వం చంపబడింది, అజ్ఞానం చంపబడింది.

పాశం అనేది ఈ జీవితాన్ని అర్థవంతంగా మరియు ఆనందదాయకంగా మార్చడం. అభిరుచి లేకుండా, జీవితం ఎక్కడ ఉంది? న మాత, న పిత, న బంధు, న సఖ – ఇలా చిన్నతనం నుంచి చెప్పడం మొదలు పెడితే, మనకు జీవితం ఉండదు. కాబట్టి ఆమె జీవితం పట్ల అభిరుచిని పెంపొందిస్తుంది. కానీ ముగింపులో, నిర్వాణ శతకంలో, అంకుశం వస్తోంది. ఈ జగన్మాత ఒక ఉత్తమ ఉపాధ్యాయురాలు. మరియు నిరాకార అస్తిత్వం యొక్క రూపం, దానిలోని ప్రతి అంగుళం మనకు ఒక పాఠం, ప్రతి అంగుళం నుండి కొంత సమాచారాన్ని పొందడానికి మనం అప్రమత్తంగా ఉండాలి, దృష్టి కేంద్రీకరించాలి.

## వందే పుస్తకపాశ మంకుశధరాం

పుస్తకం-నేర్చుకోవడం. పుస్తకం ఒక రూపం కాదు; పుస్తకం పుస్తకం కాదు, నేర్చుకోవడం. పాశం-నేర్చుకోవాలని తహతహలాడడం, నేర్చుకోవాలనే ఆసక్తి. అంకుశం-ఒక క్రమశిక్షణ. కాబట్టి ఈ మూడు అవసరం. ఈ పుస్తకం ఏమిటి? జ్ఞానంలో, జ్ఞానం యొక్క వివిధ స్థాయిలు ఉన్నాయి. జ్ఞానం; సుజ్ఞానం; విజ్ఞానం; ప్రజ్ఞానం.



# కాంచీపురం శ్రీవిద్యా జ్ఞాన పీఠం అప్‌డేట్

## ఇప్పటి వరకు పూర్తి చేసిన పనులు

**సరిహద్దు రేఖ సర్వే**: శ్రీవిద్యా జ్ఞాన పీఠం సరిహద్దు రేఖ సర్వేను స్థానిక ప్రభుత్వ అధికారులు విజయవంతంగా నిర్వహించారు. మన పీఠం అభివృద్ధి ప్రక్రియలో ఈ ముఖ్యమైన దశ. మన భూమి విస్తీర్ణం మరియు దానిని మన రాబోయే ప్రాజెక్ట్‌ల కోసం ఎలా ఉపయోగించాలో పూర్తిగా అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుతుంది.

**కాంటూర్ సర్వే**: సరిహద్దు సర్వేతో పాటు సవివరమైన కాంటూర్ సర్వే కూడా పూర్తి చేశాం. ఈ రకమైన సర్వే మన భూమి యొక్క సహజ భూభాగం మరియు స్థలాకృతి గురించి అవసరమైన డేటాను అందిస్తుంది.

## జరుగుతున్న పనులు

**సైట్ డెవలప్‌మెంట్**: మనం ప్రస్తుతం సైట్ డెవలప్‌మెంట్ దశలో ఉన్నాము - ఇందులో ల్యాండ్ ఫిల్లింగ్ వంటి పనులు ఉన్నాయి. ఈ ప్రక్రియలో నిర్మాణం కోసం ల్యాండ్‌స్కేప్‌ని సరిదిద్దడం, భద్రత మరియు స్థిరత్వం కోసం అవసరమైన అన్ని నిబంధనలు మరియు ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవడం.

**బిల్డింగ్ అంచనాలు**: పీఠం పరిధిలోని వివిధ యూనిట్ల నిర్మాణానికి సంబంధించిన వివరణాత్మక అంచనాలను రూపొందించడంలో మేము చురుకుగా పని చేస్తున్నాము. ఈ అంచనాలు మెటీరియల్ ఖర్చులు, లేబర్, టైమ్ షెడ్యూల్‌లు మరియు మొత్తం బడ్జెట్ నుండి అన్ని అంశాలను కవర్ చేస్తాయి. సరైన ప్రాజెక్ట్ ప్రణాళిక మరియు ఆర్థిక నిర్వహణ కోసం ఈ కీలకమైన దశ అవసరం.

## పెండింగ్ పనులు:

**కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (CSR) ప్రాజెక్ట్ నివేదికలు**: కార్పొరేట్ దాతలకు అందించే సమగ్ర ప్రాజెక్ట్ నివేదికలను సిద్ధం చేసే ప్రక్రియలో ఉన్నాము. ఈ నివేదికలు మన ప్రాజెక్ట్‌ల స్వభావం మరియు కార్పొరేట్ సామాజిక బాధ్యత సూత్రాలకు అనుగుణంగా ఎలా ఉంటాయి అనే వివరాలను వివరిస్తాయి.

**CSR నిధులను పొందడంలో మనకు సహాయం చేయడానికి ఆసక్తి ఉన్న వారిని సంప్రదించవలసిందిగా మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము.**



# కాంచీపురంలో నిర్మించబడే శ్రీ విద్యా జ్ఞాన పీఠమునకు తోడ్పడండి!

**శ్రీ మాత్రే నమః**

అన్ని విద్యలలో కెల్లా గొప్పది శ్రీవిద్య అని చెప్పబడుతుంది. ఎందుకంటే, దీనిలో ప్రాపంచిక, ఆధ్యాత్మిక లక్ష్యాలను చేరుకునే పద్ధతులు, అవకాశాలు మెండుగా ఉంటాయి. ఇటువంటి శ్రీవిద్యను అందరికీ నేర్పేవారు కరువైపోవడమే కాదు, ఆ విద్యను శాస్త్రబద్ధమైన రీతిలో ఉపాసన చేయడానికి అనువైన ప్రదేశాలు కూడా తగ్గిపోయాయి. ఏ ఉపాసన అయినా ఏదైనా క్షేత్రంలో చేస్తే ఫలితం ఎక్కువగా ఉంటుందని శాస్త్రాలు ఘోషిస్తున్నాయి.

ఈ లోటును తీర్చడానికా అన్నట్లు సుప్రసిద్ధ శక్తి పీఠములలో ఒకటైన కాంచీపురంలో 9 ఎకరాల విస్తీర్ణంలో ప్రసిద్ధ శ్రీ విద్యా ఉపాసకులైన శ్రీ గురు కరుణామయ గారిచే ఒక శ్రీ విద్యా జ్ఞాన పీఠము నిర్మించబడుతున్నది.

ఇందులో, శ్రీ విద్య ప్రధాన దేవత అయిన రాజరాజేశ్వరి, సదాశివునిమీద ఆశీనురాలై, 9 అడుగుల ఎత్తు గల విగ్రహ రూపంలో భక్తులను అనుగ్రహిస్తుంది. అమ్మవారికి ఇరువైపులా 5 అడుగుల ఎత్తు గల విగ్రహ రూపంలో రాజశ్యామల, వారాహీ దేవతలు భక్తులలో ఆకర్షణ శక్తిని పెంచి, వారిని వ్యతిరేక శక్తులనుండి (నెగెటివ్ ఎనర్జీ) కాపాడుతూ ఉంటారు.

అంతే కాదు. సంప్రదాయ రీతులలో విశాలంగా నిర్మించబడే యాగశాలలో అన్ని రకాల హోమ గుండములు, నిర్మాణం చేయబడతాయి. వీటితోబాటు, ఒక పెద్ద గోశాల, రెండు పుష్కరిణులు, వాటి చుట్టూ ఉపాసకులు కూర్చుని ధ్యానం చేసుకోవడానికి వసతులు, చిత్రాలలో చూపించిన విధంగా నిర్మించబడతాయి.

నక్షత్రవనం, ఔషధ వనాలతో పాటు, శాస్త్రములలో చెప్పబడిన శ్రీ విద్యా సాధనకు సంబంధించిన అన్ని పుష్ప,ఫల, పత్ర వృక్షములు 3 ఎకరాల స్థలంలో పెంచబడతాయి. ఈ వనంలో నడిస్తే, అనేక ఆరోగ్య సమస్యలు తీరడజూలై కాకుండా, గ్రహ సంబంధమైన సమస్యలు కూడా పరిష్కరించబడతాయి అని నమ్మకము.

వీటన్నింటితో బాటు, ఆసక్తి గల సాధకులు శాశ్వతంగా ఉండి ఉపాసన చేసుకోవడానికి, లేదా సంవత్సరంలో కొంత కాలం ఉండడానికి వీలుగా ప్రత్యేక వసతి గృహాలు నిర్మించబడతాయి.

కావున, భక్తులెల్లరూ ఈ బృహత్సంకల్పానికి దోహదపడుతూ, శ్రీవిద్యా ఉపాసకులకు మాత్రమే కాకుండా, పామర జనానికి కూడా ఉపయోగ పడే ఈ అద్భుత పీఠ నిర్మాణానికి ఇతోధికంగా విరాళాలు అందించి సహాయ పడవలసిందిగా వినమ్రంగా అర్థిస్తున్నాము.



దాతలు దిగువ ఇవ్వ బడిన QR code ను scan చేసి, విరాళాలు శ్రీ విద్యా లెర్నింగ్ సెంటర్ యొక్క యాక్సిస్ బ్యాంక్ అకౌంట్ నందు జమచేయవచ్చును. మరిన్ని వివరములకు 8088256632, 9951998444, 8861858899 లలో ఏదైనా ఒక ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించగలరు.

డొనేషన్ ఇచ్చెడివారు వారివారి చిరునామా ఇచ్చినచో అమ్మవారి ప్రసాదము పంపించగలము





# మన ఇంట్లో విగ్రహాలకు మనమే ప్రాణ ప్రతిష్ఠ ఎలా చేసుకోవచ్చును?

# ప్రాణ ప్రతిష్ఠ

## (1వ భాగము)

మన ఇళ్లల్లో పూజ చెయ్యడానికి ఒక విగ్రహమో, యంత్రమో మనం కొనుక్కుంటూ ఉంటాము. కొంతమంధి గురువులు ఇస్తూ ఉంటారు. ఉపాసకులు ఇస్తూ వుంటారు.

ఈ విగ్రహాలు కానీ, యంత్రాలు కానీ గురువు చేతుల ద్వారా వచ్చినప్పుడు, ఆ గురువు, ఆ విగ్రహము లేదా యంత్రమును పూర్తిగా పరిశీలన చేసి, సరైనది మాత్రమే శిష్యునకు ఇస్తాడు. అంతే కాకుండా, గురువు చేతుల మీదుగా శిష్యునికి చేరడం వలన, ఆ విగ్రహం లేదా యంత్రం, పూర్తి స్థాయిలో చైతన్యం పొంధి వస్తుంధి. కనుక, ఆ విగ్రహము లేదా యంత్రమునకు మళ్ళీ ప్రత్యేకించి ప్రాణ ప్రతిష్ఠ చేయ వలసిన అవసరం లేదు.

షాపులో కొనేముందు విగ్రహాన్ని, యంత్రాన్ని బాగా పరిశీలించి కొనుక్కోవాలి. ఆ విగ్రహము లేదా యంత్రము, ఆగమ శాస్త్ర పరంగా సరిగ్గా వుందా? లేదా? అని ఒకసారి చూసుకోవాలి. పూర్తిగా విశ్లేషణ చెయ్యకపోయినా అతి ముఖ్యమైన కొన్ని విషయాలు మనం గమనించాలి.

1. ఆ విగ్రహానికి చేతులకి, కాళ్ళకి - ప్రతి చేతికి, కాలికి ఐదు వేళ్ళు ఉన్నాయా? లేవా? అని పరిశీలించాలి. ఐదవ వేలు చిటికిన వేలు అతుక్కుపోయినట్టు ఉండవచ్చును. అలా వుంటే ఆ శక్తి పూర్తిగా ఆపాదించబడదు. అందువల్ల, కాళ్లకు, చేతులకు, ఐదువేళ్ళు సరిగా ఉన్నాయా? లేదా? అని పరిశీలించి, అలా సరిగా ఉన్నవాటిని మాత్రమే కొనుక్కోవాలి.

2. విగ్రహానికి మధ్యగా (పై నుండి క్రిందకు) ఒక గీతను (సెంటర్ లైన్) ఊహించుకుంటే, ఆ గీతనుండి కుడి భుజం ఎంత దూరం వుందో ఎడమ భుజం కుడా అంతే దూరంలో ఉండాలి. యంత్రానికైతే మధ్యలో ఊహించుకునే సెంటర్ లైన్ కు రెండు వైపులా సమానంగా ఉండాలి.

3. శరీరభాగాలు అన్నీ సరైన నిష్పత్తులలో ఉండాలి. తల ఎంత ఉందో, దానికి తగిన వక్షస్థలం, దానికి తగిన పొడవుతో కాళ్ళు, చేతులు ఉండాలి."సర్వారుణా అనవద్యాంగి" అని చెప్తారు - అంటే నిందింప తగిన అంగములు లేనటు వంటి తల్లి. అలాగే ఎటువంటి భంగిమలలో వున్నా సరే రెండు చేతుల పొడవు ఒకటే ఉండాలి.అలాగే, కుడి కాలు ఎంత పొడవు ఉందో ఎడమ కాలు అంతే పొడవు ఉండాలి.

4. విగ్రహము యొక్క కళ్లు జాగ్రత్తగా పరిశీలించాలి. కళ్లు తయారు చేసేటప్పుడు, తయారు చేసే వ్యక్తి మనో భావాలు ఎలా ఉంటాయో, అవే మనో భావాలు విగ్రహం/యంత్రం కళ్లలో ప్రతిబింబిస్తాయి. ఆ కళ్లను మనం పరిశీలనగా చూస్తే, శాంత స్వభావం కానీ, రౌద్ర స్వభావం కానీ ఆ కళ్లలో మనకు కనపడతాయి. అలా పరిశీలనగా చూసినప్పుడు, శాంత స్వభావం కలిగి ఉండి, చిరునవ్వులు చిందిస్తూ ఉన్న విగ్రహాన్ని ఎంచుకుని కొనుక్కోవలసి ఉంటుంది.

విగ్రహాన్ని / యంత్రాన్ని జాగ్రత్తగా పరిశీలించుకుని కొన్న తరువాత, విగ్రహాన్ని లేదా యంత్రాన్ని ఇంటికి తీసుకురాగానే, ముందు పాలల్లో ముంచాలి. తరువాత నీళ్లలో ముంచాలి. విగ్రహాలు లేదా యంత్రాలు ఎన్నో చేతులు తగిలి వస్తూ ఉంటాయి. ఆ కర్మలన్నీ విగ్రహం/యంత్రంలోకి వెళ్లకుండా శుద్ధి చెయ్యడం కోసం ఇలా చేస్తారు.

తరువాత, అయిదు అధివాస పూజలు చేయాలి. అంటే, శిశువు గర్భంలో పడిన దగ్గర నుండి, ప్రసవం అయేదాకా ఏ అవస్థలు అయితే ఉన్నాయో, వాటికి ఇంచుమించు దగ్గరగా ఈ అధివాస పూజలు చేస్తారు. ఎందుకంటే, ప్రాణప్రతిష్ఠ చేయడానికి ముందు అది కేవలము ఒక లోహపు ముద్ద మాత్రమే.



మొట్టమొదట శిశువు గర్భంలో పడినప్పుడు మావి(placenta) చాలా పలుచగా ఉంటుంది. ఈ స్థితికి ప్రతీకగా జలాధివాసం అన్న పేరుతో విగ్రహాన్ని లేదా యంత్రాన్ని నీటిలో ముంచి, ఒక రాత్రి అంతా ఉంచుతారు.
కొన్ని నెలల తరువాత గర్భస్థ శిశువు చుట్టూ ఉన్న మావి చిక్కబడుతుంది. ఈ స్థితికి ప్రతీకగా క్షీరాధివాసం అన్న పేరుతో విగ్రహాన్ని లేదా యంత్రాన్ని పాలల్లో ముంచి ఒక రాత్రి అంతా ఉంచుతారు.

ఇలా ప్రాణానికి ప్రతీకగా ధాన్యాధివాసము, బుద్ధికి ప్రతీకగా పుష్పాధివాసము చేసి, చివరగా ప్రసవానికి ప్రతీకగా శయ్యాధివాసం చేస్తారు. ఇవేమిటో, ఒక్కొక్కటి చూద్దాము.

ముందుగా, ఉదయాన్నే విగ్రహానికి అలంకరణ చేసి ఒక పీటమీద పెట్టి పదహారు ఉపచారాల పూజ, లేదా ఐదు ఉపచారాల పూజ చెయ్యాలి. ఆ పూజలో భాగంగా, ఏ దేవత పూజ చేశారో, ఆ దేవత స్తోత్రం గాని, సూక్తం గాని, కవచం గాని ఏదో ఒకటి...ఒకసారి చదువుకోవాలి. లక్ష్మి దేవి అయితే లక్ష్మి అష్టోత్తరం, లలిత పరమేశ్వరి అయితే లలిత అష్టోత్తరం గాని, సహస్రనామం గాని, ఖడ్గమాల గాని, త్రిశతి గాని చధివి మామూలు పూజ చెయ్యాలి. ఆ రోజు సాయంకాలం కుడా అదే పూజ చేయాలి.

తరువాత, ఈ విగ్రహం/యంత్రం/యంత్రం పట్టేటువంటి ఒక పెద్ద పాత్రని తీసుకోవాలి. ఉద్దేశ్యం ఏమిటంటే ఆ పాత్రలో నీళ్లు పోస్తే ఆ విగ్రహం/యంత్రం పూర్తిగా మునిగిపోవాలి. ఇంకా, విగ్రహం/యంత్రం ఆధారం (బేస్ అంటారు) పూర్తిగా పాత్రయొక్క నేలని తగిలేటట్టు ఉండాలి. మరీ సన్నని పాత్ర అయితే, విగ్రహాలు/యంత్రాలు పాత్ర యొక్క అంచుల మీద నిలబడతాయి. ఆలా అవకూడదు. విగ్రహాన్ని/యంత్రాన్ని పాత్రలో ఉంచి, ఆ విగ్రహం/యంత్రం మునిగే దాకా నీళ్లు పోయాలి(ఈ నీరు పోసేటప్పుడు వీలుంటే, ఆ విగ్రహము లేదా యంత్రములోని దేవతకు సంబంధించిన ఏద్దైనా స్తోత్రం చదవవచ్చును). ఆ రాత్రి అంతా కుడా ఆ విగ్రహం/యంత్రం ఆ నీళ్ళల్లోనే ఉంటుంధి. దీన్ని "జలాధివాసం" అంటారు. వీలుంటే ఒక లాలిపాట పాడవచ్చును.

- మిగిలిన అధివాసాల గురించి వచ్చే సంచికలో తెలుసుకుంటారు -



# శ్రీ సప్తశృంగి దేవి ఆలయం

## వాణి-సప్తశృంగి గఢ్, మహారాష్ట్ర




## ఆలయ విశిష్టత:

ఈ ఆలయం మహారాష్ట్రలోని పశ్చిమ కనుమలలో సహ్యాద్రి పర్వత సానువులలో వాణి పర్వతంపై ఉన్నది. ఈ దివ్య క్షేత్రం ఏడు పర్వత పంక్తుల మేలు కలయిక కావడం వల్ల ఈ క్షేత్రాన్ని సప్తశృంగి అని పిలుస్తున్నారు.అమ్మవారి శరీరభాగాలు పడిన ప్రదేశాలు శక్తి పీఠాలుగా అవతరించాయి. ఆ 51 శక్తి పీఠాలలో ఇది కూడా ఒక శక్తి పీఠంగా విరాజిల్లుతున్నది. సతీదేవి యొక్క కుడిచెయి పడిన ప్రాంతమే ఈ సప్త శృంగీ దేవీ మందిరము.

వాణిలో ఉన్న సప్తశృంగి దేవి పీఠం అర్థ శక్తి పీఠంగా విరాజిల్లుతున్నది. సప్తశృంగి దేవీ అభీష్టసిద్ధి వరప్రదాయినిగా, భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా, విరాజిల్లుతోంది. మహిషాసురుని వధ అనంతరం అమ్మవారు సప్తశృంగి మాత రూపంలో ఇక్కడ స్వయంభువు గా వెలిశారని చెబుతారు. త్రేతా యుగంలో నాసిక్ లోని తపోవననానికి సీతారామలక్ష్మణులు విచ్చేసినప్పుడు ఈ పీఠాన్ని సందర్శించారట. ఈ అమ్మవారు మరాఠా ప్రజల కుల దేవతగా పూజలు అందుకుంటున్నది.

## స్థల పురాణం, పురాణ ప్రస్తావన:

దుష్టశిక్షణ, శిష్ట రక్షణ చేయడానికి దేవి అనేక రూపాలలో అవతరించింది. మహిషాసురుడు, చండముండా, శుంభ, నిశుంభ వంటి తదితర రాక్షసులను వధించడానికి ఆదిశక్తి మహిషాసురమర్ధిని, చాముండ, చండిక, దుర్గా, కౌశికి వంటి అవతారాల్లో అవతరించి శాంతి దామాన్ని స్థాపించిందని స్కంద, మార్కండేయ, దేవీ భాగవతాల్లో ప్రముఖంగా పేర్కొనడం జరిగింది. మహిషాసురుడి ఆగడాల నుండి విముక్తి పొందడానికి సకల దేవతలూ దేవీ మాతను వేడుకొన్నప్పుడు, అమ్మవారు సప్తశృంగి రూపంలో ప్రత్యక్షమై మహిషాసురుని వధించింది. పూర్వం భీమాసురుడనే రాక్షసుడు దేవతలను, మునులను తీవ్రంగా హించడం మొదలుపెట్టడాట, అనంతరం దేవలోకంలో దేవతలను హింసించి, వారి లోకాన్ని అపహరించాడట. దేవతలు భీమాసురుడి ఆగఢాలు భరించలేక మార్కెండేయ మహర్షిని ప్రార్థించగా శక్తి మాత ఏడు రూపాల కలయికైన సప్తశృంగి మాతగా అవతరించి భీమాసురుడిని మట్టు పెట్టి లోకానికి శాంతి సౌఖ్యాలు అంధించినదట. అప్పటి నుండి సప్తశృంగి మాత ఈ క్షేత్రంలోనే కొలువైనట్లు పురాణాల ద్వారా అవగతం అవుతోంది. బ్రహ్మ దేవుడి కమండలం నుండి ఆవిర్భవించిన గిరిజా మహానంది దేవి ఈ సప్తశృంగి రూపంలో ఉంటున్నదని భక్తుల విశ్వాసం. అందుకే ఈ శక్తి పీఠంలోని దేవి బ్రహ్మస్వరూపిణిగా కూడా పిలువబడుతున్నది.

## నిర్మాణ శైలి, ఆలయం లోని దేవతా మూర్తి వివరాలు:

సప్తశృంగి దేవి దేవాలయం క్రీ.శ. 1700లో నిర్మించిన చాలా పురాతనమైన కట్టడం, గత కొన్నేళ్లుగా కొండ చరియలు విరిగిపడటంతో ఈ గుడి తరచుగా దెబ్బతింటోంది. అయితే సంవత్సరాల తరబడి మరమ్మతులు మరియు చేర్పులు జరిగాయి.








ఈ ఆలయం రెండు అంతస్తులు కలిగి ఉంటుంది, పై అంతస్తులో ఒక గుహలో దేవి స్వయంభూ (స్వయంగా) పర్వతం మీద ఉన్న రాతిపై వెలసినట్లు చెబుతారు. ఆమె చుట్టూ ఏడు శిఖరాలు ఉన్నందున ఈ అమ్మవారికి సప్తశృంగి మాత అనే పేరు వచ్చింది. ఈ శక్తి పీఠం సముద్ర మట్టానికి 4400 అడుగుల ఎత్తులో ఉంది. ఈ శక్తిపీఠానికి ఒక వైపు లోతైన లోయ, మరో వైపు చుట్టూ ప్రక్కలా పచ్చగా, ఆహ్లాదంగా అలరించే ప్రకృతి అందాలతో ఎత్తైన పర్వతాలున్నాయి. పర్వతం పై ఉన్న ఈ ఆలయానికి వెళ్ళటానికి 510 మెట్లు కలిగిన నడక మార్గం ఉంది. 1710 లో అమ్మవారి భక్తురాలైన ఉమాబాయి ఈ మెట్ల మార్గాన్ని నిర్మింపచేశారు. 2018లో, కొండ మీదకు వెళ్ళటానికి ఒక 'funicular trolley train' ప్రారంభించబడింది. మెట్ల మార్గంలో వెళ్లలేని యాత్రికులు కొన్ని నిమిషాల్లోనే ఆలయానికి చేరుకోవడానికి 'funicular trolley train' ప్రారంభించబడింది. అలాగే మనం నేరుగా ఆలయం లోపలికి చేరుకోవడానికి ఒక ఎలివేటర్ కూడా ఏర్పాటు చేయబడింది. ఈ ఆలయంలో అమ్మవారి మూలవిరాట్ వద్ద పరమశివుడు బాణ లింగంగా దర్శనమిస్తాడు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గణపతి మందిరం, మహాదేవ మందిరం మరియు మార్కండేయ ఋషి మందిరములను భక్తులు దర్శిస్తారు.

## ప్రధాన దేవతా మూర్తి వైశిష్ట్యం:

స్థానికులు చెప్పే కథనాల ప్రకారం ఇక్కడ ఒకానొకప్పుడు తేనె పట్టును ఛేదించాలని ప్రయత్నించిన ఒక వ్యక్తి ఈ అమ్మవారి విగ్రహాన్ని మొట్టమొదటగా చూశాడట. రజతమయమైన గర్భగుడిలో ఈ సప్తశృంగి దేవి మూర్తి మహిషాసురమర్దిని రూపంలో 8 అడుగుల ఎత్తు ఉంటుంది. మహిషాసురుడి మర్దన కోసం వివిధ దేవతలు ఇచ్చిన ఆయుధాలు ఇక్కడి దేవికి ఉన్న 18 హస్తాలలో అలరారుతుంటాయి. పరమేశ్వరుడి త్రిశూలం, విష్ణు చక్రాయుధం, వరుణుడి శంఖువు, అగ్ని జ్వాలాయుధం, వాయువు విల్లు-బాణాలు, ఇంద్రుడి వజ్రాయుధం, యమదండం, దక్షప్రజాపతి స్ఫటిక మాల, బ్రహ్మ కమండలం, సూర్య కిరణాలు, కళాస్వరూపి కత్తి, క్షీరసాగరుడి హారం, కుండలం, కంకణం, గంట, విశ్వామిత్రుడి పరశు మరియు ఆయుధం ఇక్కడి దేవి చేతుల్లో అలరారుతుంటాయి.

ఇన్ని దేవతల ఆయుధాలతో వెలిసిన మూర్తి ఇది ఒక్కటే అని చెప్పవచ్చును. అందువల్ల ఈ దేవిని కొలిస్తే సర్వ దైవతారాధనలో వచ్చే ఫలితం లభిస్తుందని చెప్పవచ్చును.

అమ్మవారి మూర్తి ఎల్లప్పుడూ సింధూరము పూయబడి ఉంటుంది. ఎందుకంటే, ఒక రకంగా చూస్తే, ఇన్ని ఆయుధాలు ధరించినప్పుడు వచ్చే సాధారణ ఉగ్ర స్వరూపాన్ని అదుపులో పెట్టి, సౌమ్య దేవతగా భక్తులను అనుగ్రహించడం కోసం సింధూరం పూస్తారని చెప్పవచ్చును. అమ్మవారు పట్టు వస్త్రాలలో అనేక ఆభరణాలతో మనోహరంగా ఉంటుంది. చైత్రమాసంలో దేవి దరహాస వదనంతో ఉండగా, శరన్నవరాత్రులలో రుద్రరూపంలో ఉంటుందని చెబుతుంటారు. ఈ క్షేత్రంలో అమ్మవారు మహాకాళీ, మహాలక్ష్మి, మహాసరస్వతి యొక్క సంయుక్త స్వరూపంగా ప్రసిద్ధి గాంచింది.



అమ్మవారి మూర్తి ఎల్లప్పుడూ సింధూరము పూయబడి ఉంటుంది. ఎందుకంటే, ఒక రకంగా చూస్తే, ఇన్ని ఆయుధాలు ధరించినప్పుడు వచ్చే సాధారణ ఉగ్ర స్వరూపాన్ని అదుపులో పెట్టి, సౌమ్య దేవతగా భక్తులను అనుగ్రహించడం కోసం సింధూరం పూస్తారని చెప్పవచ్చును. అమ్మవారు పట్టు వస్త్రాలలో అనేక ఆభరణాలతో మనోహరంగా ఉంటుంది. చైత్రమాసంలో దేవి దరహాస వదనంతో ఉండగా, శరన్నవరాత్రులలో రుద్రరూపంలో ఉంటుందని చెబుతుంటారు. ఈ క్షేత్రంలో అమ్మవారు మహాకాళీ, మహాలక్ష్మి, మహాసరస్వతి యొక్క సంయుక్త స్వరూపంగా ప్రసిద్ధి గాంచింది.

## అర్చన విశేషములు:

ఆలయంలో అమ్మవారికి రోజుకి 4 సార్లు అర్చన జరుగుతుంది. ఉదయం 5.30 గంటలకు సప్తశృంగి అమ్మవారికి సుప్రభాత సేవ జరుగుతుంది, కాకడ హారతి ఇస్తారు. ఉదయం 7.00 నుండి 9.00 వరకు అమ్మవారికి పంచామృత అభిషేకం, సూర్య కుండం నుంచి తెచ్చిన జలంతో అభిషేకం, అలంకారం మరియు షోడశఉపచార పూజ జరుగుతుంది. మధ్యాహ్నం 12.00 గంటలకు మహానైవేద్య హారతి జరుగుతుంది. సాయంత్రం 7.00 గంటలకు సంధ్య హారతి ఇస్తారు. మంగళవారం, శుక్రవారాలలో, అష్టమి, నవమి, చతుర్దశి, గుడిపడవా, గోకులాష్టమి, కోజాగిరి, లక్ష్మీపూజ వంటి పర్వదినాలలో ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఇక్కడ చైత్ర, ఆశ్వీయుజ నవరాత్రులలో ఇక్కడ ఉత్సవం జరుగుతుంది. అలాగే చైత్ర మాస నవమి(శ్రీరామనవమి) నుండి చైత్ర పూర్ణిమ వరకు ఇక్కడ చైత్రోత్సవం అనే పెద్ద ఉత్సవం జరుగుతుంది. అనేక మంది స్త్రీలు ఈ ఉత్సవంలో పాల్గొని సంతానం కొరకు అమ్మవారికి పూజలు నిర్వహిస్తారు. వేల మంది భక్తులు అమ్మవారికి పసుపు, కుంకుమ, వస్త్రాలు, గాజులు సమర్పిస్తారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో 'దేవి సప్తశతి' పారాయణ చేస్తారు. చైత్ర చతుర్దశినాడు అమ్మవారి పతాకమును(జెండాను) పూజించి ధరేగాంవ్ గ్రామంలో ఊరేగించి ఆ రోజు అర్ధరాత్రి వాణి పర్వత శిఖరంపై ఆ జెండాను స్థాపిస్తారు. తర్వాత రోజు చైత్ర పూర్ణిమ నాడు భక్తులు పర్వత శిఖరంపై ఆ పవిత్ర పతాకాన్ని దర్శించుకుంటారు.

## దర్శన సమయములు, క్షేత్రాన్ని చేరుకునే మార్గములు:

రోజూ ఉదయం 5:00 గంటల నుంచి రాత్రి 9:00 గంటల వరకు

సప్తశృంగి దేవీ ఆలయానికి దగ్గరలో ముంబై లేదా పూణే విమానాశ్రయాలున్నాయి. ఇక్కడి నుండి నాసిక్ పట్టణానికి బస్సు లేదా ప్రైవేట్ వాహనాల్లో వెళ్లవచ్చు. అన్ని ముఖ్యమైన నగరాల నుండి నాసిక్ నగరానికి రైలు మార్గం ఉంది. నాసిక్‌కు 65 కిలోమీటర్ల దూరంలో సప్తశృంగి పర్వత శ్రేణి ఉంది. ఇక్కడికి చేరుకోవడానికి మహారాష్ట్ర రోడ్డు రవాణా బస్సును లేదా ప్రయివేటు వాహనాన్ని ఉపయోగించవచ్చు.



# నిరాశ, నిస్పృహల (డిప్రెషన్) నుండి బయటపడే అద్భుత మార్గం

ఈరోజుల్లో చాలా మంది నిరాశ, నిస్పృహలలో ( depression ) ఉంటున్నారు . కొందరికి ఆర్థిక సమస్యలు , కొందరికి అనారోగ్య సమస్యలు, మరికొందరికి సరియైన ఉద్యోగం రాలేదని బాధ , అశాంతి , నిరాశ మరియు నిస్పృహ. వీటి నుంచి బయటపడడానికి చాలా మార్గాలు అన్వేషిస్తున్నారు కానీ ఫలితం కనిపించటంలేదు.

చండీ పాఠం యొక్క ప్రథమ చరిత్రలో "మధు-కైటభ" అనే ఇద్దరు రాక్షసులని అమ్మవారు సంహరిస్తుంది . "మధు" అహంకారానికి, "కైటభుడు" ఆత్మ న్యూనత లేదా నిరాశా భావనకి సంకేతం. మనం దేనికీ పనికిరాము.. అని కృంగిపోవడం వల్ల నిరాశ-నిస్పృహలకు లోనవుతాం. ఇవి కూడా అమ్మవారి మాయ వల్లే కలుగుతున్నాయి అనడంలో సందేహం లేదు. నిరాశ-నిస్పృహల నుంచి బయటపడాలి అంటే వాటి యొక్క తీవ్రతని బట్టి పరిష్కార మార్గాలు ఉన్నాయి.

అన్ని పరిష్కారాలలో గమనించవలసిన ముఖ్య విషయం ఒకటి ఉన్నది. ఎవరైతే ఈ సమస్యతో బాధ పడుతున్నారో వారికి కొంత అవగాహన కల్పించాలి. మనమంతా మంత్రం చదివితే తక్షణమే దాని ఫలితం ఆశిస్తున్నాం. కానీ అలా జరగదు. మంత్రం చెప్తే ఫలితం ఖచ్చితంగా వస్తుంది. కానీ ప్రయత్నపూర్వకంగా మనం మన ఆలోచనా ధోరణి కూడా కొంత మార్చుకోవాల్సిన అవసరం ఉన్నది. ఉన్నదానితో తృప్తి పడడం అలవర్చుకోవాలి , మనలో పరిపూర్ణత రావాలి.

శంకరాచార్యుల వారు చిన్న ఉసిరికాయతో తృప్తి చెంది కనకధారా స్తోత్రం చదివితే కనకవర్షం కురిసింది. ఎందుకు కురిసింది అంటే శంకరాచార్యుల వారు తృప్తితో చదివారు. మరియు ఆయన కోసం చదవలేదు.. బీద మహిళ అయినా నాకు దానం చేసింది... అనుగ్రహించు తల్లీ అని చదివారు. దయ, తృప్తి లాంటి మంచి గుణాలని పెంపొందించుకుంటూ ఈ మంత్రాలని చదివితే తప్పనిసరిగా ఫలిస్తాయి.

**ఆత్మ న్యూనతా భావం నుండి బయట పడటానికి పరిష్కార మార్గాలు క్రింద వివరించబడ్డాయి.**

1. డిప్రెషన్ (Depression) లేదా ఆత్మ న్యూనతా భావాన్ని తగ్గించే సులభమైన ప్రక్రియ **ఉప్పునీటి స్నానం**. గళ్ళ ఉప్పు తీసుకుని... మూడు దోసిళ్ళ గళ్ల ఉప్పు నీటిలో కలిపి ఆ నీటితో బాధపడుతున్న వ్యక్తికి స్నానం చేయించాలి. ఆ స్నానం చేయించేటప్పుడు " ఐం హ్రీం శ్రీం దుష్ట దూరా దురాచార శమనీ దోష వర్జితాయై నమః పాహిమాం రక్షమాం " అని ఉచ్చరిస్తూ స్నానం చేయించాలి. ఉప్పు నీటి స్నానం పూర్తి అయ్యాక , సాధారణ నీళ్లతో మరలా స్నానం చేయవచ్చు. ఈ ప్రక్రియని మనం కూడా చేసుకోవచ్చు,ఈ రోజులలో మన జీవన శైలి వల్ల.. అవసరార్థం పలుచోట్ల తిరుగుతున్నాం, వాటి ప్రభావం మన పైన కూడా ఉండి రకరకాల దోషాలు కలుగుతాయి. అందుచేత " దుష్ట దూరా దురాచార శమని" అంటూ మనల్ని రక్షించమని అమ్మని అడుగుతున్నాం.

2. డిప్రెషన్ లేదా ఆత్మ న్యూనతా భావం సాధారణ స్థాయిలో సమస్య ఉంటే, విశుద్ధి చక్రం ( కంఠ స్థానం) దగ్గర కంఠానికి ముందు ఒక చెయ్యి , వెనుక ఒక చెయ్యి తాకేటట్లు ఉంచి ఈ క్రింద 16 మంత్రాలూ చదవాలి. ఈ ప్రక్రియ చేసేవాళ్ళు వారి కుటుంబ సభ్యులు అయ్యి ఉండాలి, అంటే పిల్లలకి తల్లి, భర్తకి భార్య, భార్యకి భర్త.. ఈవిధంగా చేయవచ్చును.

1. అం అమృతాయై నమః
2. ఆం మానదాయై నమః
3. ఇం పూషాయై నమః
4. ఈం తుష్ట్యై నమః
5. ఉం పుష్ట్యై నమః
6. ఊం రత్యై నమః
7. ఋం ధృత్యై నమః
8. ౠం నమః శశిన్యై నమః
9. ఌం చంద్రికాయై నమః
10. ౡం కాంత్యై నమః
11. ఏం జ్యోత్స్నాయై నమః
12. ఐం శ్రియై నమః
13. ఓం ప్రీత్యై నమః
14. ఔం అంగదాయై నమః
15. అం పూర్ణాయై నమః
16. అహం పూర్ణామృతాయై నమః

3. మరొక ఉత్తమమైన మంత్రం వర్ణమాలలో ఉన్న 16 అక్షరాలకు "నమః " అని జత చేసి ఈ క్రింది విధంగా ఉచ్చరిస్తూ శక్తి ప్రవహింపచేయాలి . ఇవన్నీ అమ్మ స్వరూపం ... కంఠం దగ్గర దత్తాత్రేయ స్వరూపం లో ఉన్న గరళ కంఠుడైన శివుడిని, అమ్మవారిని కలుపుతున్నాం.

**అం నమః ఆం నమః .......ఆడియో ఫైల్**

"అం నమః " "ఆం నమః" "ఇం నమః"
"ఈం నమః" "ఉం నమః" "ఊం నమః"
"ఋం నమః" "ౠం నమః" "ఌం నమః"
"ౡం నమః" "ఏం నమః" "ఐం నమః"
"ఓం నమః " "ఔం నమః " "అః నమః "
"అహం నమః"

4. ఆత్మ న్యూనతా భావం అత్యంత తీవ్ర స్థాయిలో ఉన్నప్పుడు అద్భుతమైన పరిష్కారం ఉన్నది. మానసిక సమస్యలన్నీ " రాహు-దోషం " వల్ల కలుగుతాయి. రాహు గ్రహ వర్ణనలో "కరాళ వక్త్రం కరవాల శూలీ" అని ఉంటుంది. "కరాళ వక్త్రం" అనగా ఎప్పుడు చూసినా చింతిస్తున్న వదనంతోనే ఉంటాడు.



పొరపాటున మనం పలకరిస్తే, వారి నైరాశ్యమైన స్పందన విని మనం కూడా నిరాశకు లోనవుతాం. ఇలాంటి తీవ్రమైన సమస్య ఉన్నప్పుడు "వారాహి" మంత్రం అద్భుతమైన ఉపశమనం కలిగిస్తుంది.

**"ఐం గ్లౌం ఐం నమో భగవతీ వార్తాళి వార్తాళి వారాహి వారాహి వరాహముఖి వరాహముఖి అంధే అంధిని నమః రుంధే రుంధిని నమః జంభే జంభిని నమః మోహే మోహిని నమః స్తంభే స్తంభిని నమః సర్వ రోగ ప్రరోగాణాం సర్వేషాం సర్వ వాక్చిత్త చక్షుర్ముఖ గతి జిహ్వా స్తంభనం కురు కురు శీఘ్రం వశ్యం ఐం గ్లౌం ఠః ఠః ఠః ఠః హుం అస్త్రాయ ఫట్ స్వాహా"**

ఈ మంత్రాన్ని రోజూ 16 సార్లు వినాలి. వారాహి మంత్రంలో "**సర్వదుష్ట ప్రదుష్టానాం**" అనే పదాన్ని "**సర్వ రోగ ప్రరోగాణం**" అని మార్చుకొని పరిష్కారంగా ఉపయోగించాలి.

ఒక ముఖ్యమైన గమనిక "వారాహి" మంత్రాన్ని ఇక్కడ రోగ నివారణ యొక్క సాధనంలా ఉపయోగిస్తున్నాం . ఉపాసన చెయ్యాలి అంటే గురువు దగ్గర దీక్ష తీసుకోవాలి. కానీ అందరికీ గురువు దొరకరు , దొరికినా సాధకుడి అర్హత నిర్ణయించాక మాత్రమే దీక్ష ఇస్తారు. ఈ మంత్రాన్ని ఇంట్లో 24 గంటలూ వింటూ ఉండటానికి గురువు ద్వారా దీక్ష అవసరం లేదు. ఆడియో ఫైల్ కావలసిన వారు ఇక్కడ డౌన్ లోడ్ చేసుకోవచ్చును.

వారాహి మంత్రం ఆడియో ఫైల్

ఈ వారాహి మంత్రం 24 గంటలూ ఇంట్లో వినిపిస్తూ ఉంటే , ఆ మంత్రం యొక్క శబ్ద తరంగాల ప్రకంపనలు ఆ ఇంటి వాయు మండలాన్ని శుద్ధి చేస్తాయి. వాయుమండలం శుద్ధి అయ్యాక దానిలో ఉన్న శక్తిని మనం గ్రహించగలుగుతాము.

మనిషి జన్మ లభించడమే మహా భాగ్యం కదా. "జంతూనాం నర జన్మ దుర్లభం" అన్నారు , మోక్షం పొందడానికి అమూల్యమైన అవకాశం లభించిన జన్మ అని ఇతర జంతుజాలం అంతా మనల్ని చూసి అసూయ పడుతుంటాయట. ఇంత మంచి జన్మ ఉంది , బుద్ధి, కళ్ళు.. ఇవన్నీ ఉండి కూడా నిరాశ చెందుతున్నాము - అంటే ఎక్కడో మనలోనే లోపం ఉందని గ్రహించాలి. ఇది తెలుసుకుని మనం పైన చెప్పినటువంటి తరుణోపాయాల ద్వారా తప్పనిసరిగా నిరాశ, నిస్పృహల (DEPRESSION) నుంచి బయట పడవచ్చు , దీనిలో సందేహమే లేదు.

5. దిగువ ఇచ్చిన దుర్గా యంత్రాన్ని కలర్ లో ప్రింట్ చేసుకుని, లామినేట్ చేయించుకుని, ఆ యంత్రంలో, అన్నిటికన్నా లోపల ఉన్న ఎర్ర త్రికోణం దిగువ వైపు చూస్తున్నట్లుగా తలగడ క్రింద ఉంచుకొని పడుకోవాలి. ఇలా చేయడం ద్వారా , ఆ యంత్రం లోని శక్తి, మన మెదడు లోని ప్రకంపనలను అదుపులో ఉంచి, తద్వారా ఈ నైరాశ్య శక్తి నుండి మనలను రక్షిస్తుంది. ఇందుకు ఏ మంత్రమూ జపించనవసరం లేదు. (దుర్గా యంత్రము పేజీ చివరిలో ఉంది).

6. నైరాశ్యము మరీ ఎక్కువగా ఉన్నప్పుడు పై అన్ని పరిహారాలతో పాటు, గురువు దగ్గర దీక్ష తీసుకుని, చండీ నవార్ణ మంత్రము అనగా "**ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే**" అన్న మంత్రాన్ని జపం చేస్తూ ఉంటే, అద్భుతమైన చైతన్య శక్తిని పొందగలరు.

7. రుద్రుడు మన శరీరములో ఉన్న నరములలోని శక్తికి అధిష్ఠాన దేవత. అందువల్లనే రుద్రుని పూజించేటప్పుడు, తంద్రైౢ్య నమ- అని పూజిస్తారు. తంత్రి అనగా నరములు. అందువల్ల, ఈ క్రింది పరిహారం కొన్ని సమయాల్లో అద్భుతంగా పని చేస్తుంది.

ఒక రాగి గ్లాసులో నీరు తీసుకుని, కొంచెం విబూధి వేసి, ఒక రాగి ఉద్ధరిణతో ఆ నీటిని పైకి తీసి మరలా అదే గ్లాసులో పోయాలి. దీనిని ప్రోక్షణ అంటారు. ఇలా చేస్తూ ఉన్నప్పుడు రుద్ర నమక చమక పారాయణను వింటూ ఉండాలి. ఈ పారాయణ పూర్తి సమయం వరకూ ప్రోక్షణ చేస్తూ ఉండాలి.

8. చంద్రమా మనసోజాతః అంటారు అనగా చంద్ర శక్తి బుద్ధిని నియంత్రిస్తుంది. అందుచేత, ప్రతి పౌర్ణమి అనగా రాత్రి గల పౌర్ణమి నాడు ఒక వెండి గ్లాసులో పాలు తీసుకుని, దానిలో రెండు చెంచాల తేనె, చిటికెడు పచ్చ కర్పూరం వేసి, బాగా కలిపి, చంద్రుని వెన్నెల ఆ పాలలో నేరుగా పడే విధంగా గ్లాసును ఉంచాలి (అనగా ఆరుబయట ఉంచాలి తప్పితే, ఇంట్లో కిటికీ వెనకాల ఉంచినప్పుడు, అడ్డు వచ్చే అద్దము చంద్ర శక్తిని బాగా తగ్గిస్తుంది). ఇలా గ్లాసును వెన్నెలలో ఉంచి, లలితా సహస్రనామము గానీ, ఖడ్గమాల గానీ, చదివి, అమ్మవారిని చంద్రుని రూపంలో ఆరాధించి, ఆ పాలను చంద్రునికి నివేదన చేసి, ఆ క్షీర ప్రసాదాన్ని నైరాశ్య సమస్యతో బాధ పడే వారికి ప్రసాదంగా ఇవ్వాలి. ఈ విధంగా 8 పౌర్ణమిలు చేస్తే నైరాశ్య భావం చాలావరకు తగ్గుతుందని, చాలా మంది అనుభవం పొంది, మాకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

పై అష్ట పరిహారాలలో అన్నీ కానీ, ఏవో కొన్ని కానీ, పట్టు వదలకుండా, భక్తి శ్రద్ధలతో, నమ్మకంతో చేస్తే, అమ్మవారి అనుగ్రహం వలన కొద్ది రోజులలోనే నైరాశ్య భావననుండి బయటపడతారు.

### మీరు క్రింది ఫైళ్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

- వారాహి మంత్రం ఆడియో ఫైల్
- వర్ణ మాతృకా న్యాసము
- దుర్గా యంత్రము (యంత్ర చిత్రాన్ని చూడండి)








# భర్త భార్యకు సువాసిని పూజ చేయవచ్చునా?

భార్యని పూజించుకోవడం అనేది రామకృష్ణ పరమహంసగారి దగ్గర నుండి మనం నేర్చుకున్నాం. ఆయన శారదాదేవిని పూజించారు, ఆ పూజ చేసే వారు ఆ సమయం లో ఆవిడను తల్లిగా పూజిస్తారు. ఎప్పుడైతే నువ్వు నీ భార్యని నీ తల్లి లాగా చూస్తావో, అప్పుడు నీలో సాత్వికత పెరిగి, నీ బాధ్యతలను నువ్వు నిర్వర్తించేటపుడు ఆ సమభావం కలుగుతుంది."శివజ్ఞాన ప్రదాయిని" అన్న పదము, "శివా స్వాధీన వల్లభా" అన్న పదము, "శివ కామేశ్వరాంకస్థా" అన్న పదము, ఇవన్నీ కూడా శక్తి యొక్క ఆధిపత్యాన్ని మనకి నిరూపిస్తాయి. మీరు భార్య దగ్గర కూర్చుని పూజ చేయడం వలన మీరు ఏమి లోకువ అవటం లేదు. నిజానికి ఇంకా ఎంతో ఎత్తుకు ఎదుగుతున్నారు. అలాగే "భార్యకి పూజ చేస్తే ఏదో ఆయుష్షు తగ్గిపోతుంది". అని అనుకోనక్కర లేదు. ఇవన్నీ ఏదో వేదకాలం నుండి "స్త్రీ"ని అణగ దొక్కటానికి ఉపయోగించ బడినటువంటి జిమ్మిక్కులు. నిజానికి "భార్య కాళ్ళు పట్టుకుంటే ఆయుష్షు తగ్గిపోతుంది"అనుకుంటే, మీ భార్య కాళ్ళకి మట్టెలు తొడిగినప్పుడే అది జరిగిపోయి ఉంటుంది కదా! ప్రతి రోజూ, ఇరవై నాలుగు గంటలూ మీ సేవ చేస్తున్న మీ భార్యకు మీరు ఒక్క రోజు పాద పూజ చేస్తే ఏమీ తప్పు లేదు. కృతజ్ఞ్ఞతా పూర్వకంగా అయినా సరే, ఆ జీవికి నేను పూజ చెయ్యాలి. భార్యకి పూజ చేసేటపుడు "నాకు పిల్లల్ని కని ఇచ్చావు. నువ్వు లేకపోతే నాకు సంతతే లేదు, నేను కనలేను. నాకు కని ఇచ్చావు, నన్ను పెంచావు, నా బట్టలు ఉతికావు, నాకు వంట వండి భోజనం పెట్టావు." అటువంటి తల్లికి పూజ చేయటంలో తప్పు ఏమీ లేదు.

ముందుగా భార్య ఎటువంటి బాధ్యతలు నిర్వర్తిస్తుందో చెప్పుకుందాం. ఉదయాన్నే, సూర్యోదయానికి ముందే లేవాలి. లేచిన వెంటనే స్నానం చెయ్యాలి. వంట వండుతున్నంత సేపూ ఒక భగవన్నామాన్ని జపిస్తూ వండితే అది అమృత తుల్యంగా మారి పిల్లలు, భర్త రక్షించబడతారు. ఆ మంచి పనికి కారణం భార్యయే కదా. భర్త సంపాదించి డబ్బు తెస్తున్నారు. కానీ వారి ఆరోగ్యాన్ని, ఆయుష్షుని రక్షించాలీ అంటే అంతా భార్య చేతుల్లోనే ఉంది. వంట వండే సమయంలో ఏ మాత్రం విసుక్కున్నా, వేరే ఆలోచనలు వచ్చినా వండిన పదార్థం విషం కింద మారుతుంది వాళ్లకి. తెలియకుండానే అనేక రకాల రోగాలు వస్తాయి. అందుచేత వంట వండటం దగ్గర నుండి ఏ సేవ చేసినా సరే ఒక తాదాత్మ్యకతతో భగవన్నామ చెప్పుకుంటూ చేసే భార్య తప్పనిసరిగా, దేవతతో సమానంగా పూజింపబడే అర్హత కలిగినది.

పూర్వకాలంలో ఋషులు, మునులు కూడా తమ భార్యలకు పూజాధికములు నిర్వర్తించి, గొప్ప ఉపాసన చేసేవారు అని చాలాచోట్ల చెప్పబడింది. ఇటువంటి సువాసిని పూజ కూడా వారి తపశ్శక్తికి ఒక కారణమని చెప్పవచ్చును.

భార్యను ఉన్నతాసనం మీద కూర్చోబెట్టి, భర్త, ఆవిడ కాలి దగ్గర ఆశీనుడై, సాక్షాత్తూ అమ్మవారే జీవస్వరూపంగా తనముందు ఉన్నది – అన్న తాదాత్మ్య భావంతో పూజ చేయాలి. ఎక్కడా అహంకారాన్ని దగ్గరకు రానీయకుండా, పాదాలకు అభిషేక, అలంకారములు చేస్తూ, పూజ చేసి, శిరస్సు వంచి నమస్కరించినప్పుడు, సాక్షాత్తూ ఆ జగన్మాత యొక్క సంపూర్ణ కృపకు పాత్రుడై, వారు, వారి కుటుంబము సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని చెప్పడంలో సందేహం ఎంతమాత్రమూ లేదు.

# శ్రీవిద్యలో నా ప్రయాణం

చింతు రమేష్



**శ్రీ మాత్రే నమః**

నేను గురూజీ శిష్యుడిని. శ్రీవిద్యా సాధనలో నాకు కలిగిన అనుభవాలను ఇక్కడ తెలియజేసే ప్రయత్నం చేస్తాను. ఈ నా అనుభవాలు ఎవరికైనా ఈ పవిత్ర మార్గంలో ప్రయాణించడానికి ప్రేరేపించగలిగితే, లేదా ఈ దివ్య జ్ఞానాన్ని వ్యాప్తి చేయడంలో గురూజీకి ఏ విధంగానైనా సహాయం చేస్తే, నేను ఇక్కడ నా అనుభవాలు తెలియజేయటానికి ముఖ్య కారణమైన నా ఉద్దేశ్యం నెరవేరుతుంది.

చాలా నెలల క్రితం, ఒకానొక రోజు నేను ఏమీ చేయకుండా ఇంట్లో కూర్చుని ఉన్నాను. యాదృచ్ఛికమైన ఆలోచనలు నా మనసులో అటూ ఇటూ తిరుగుతున్న ఆ సమయంలో ఎందుకో శ్రీ విద్య గురించి స్ఫురించింది. శ్రీవిద్య గురించి నేను ఇంతకు ముందు విన్నాను, కానీ దానిని నేర్చుకోవాలనే బలమైన కోరిక నాకు ఎప్పుడూ కలగలేదు. ఈసారి, నా మనసు చెప్పిన ప్రకారం, నేను గూగుల్‌లో వెతకడం ప్రారంభించి, శ్రీమేరు వెబ్‌సైట్‌కి వచ్చాను. ఆ వెబ్ సైట్ లో పొందుపరచబడిన విషయాలన్నీ నన్ను ఆకట్టుకున్నాయి. అప్పుడు దేవి ఉపాసన (దేవత ఆరాధన) వైపు నాకు సహజమైన ఆకర్షణ ఏర్పడింది. "దేవత నన్ను శ్రీవిద్య మరియు గురూజీని కనుగొనటానికి దారితీసింది కాబట్టి, నేను దానిని కొనసాగించాలని ఆమె కోరుకుంటుంది. బహుశా ఇది ఆమె నుండి గ్రీన్ సిగ్నల్ కావచ్చు, కొన్ని విషయాలు దేవతల దయతో మాత్రమే జరుగుతాయని నాకు తెలుసు. బహుశా ఆమె నన్ను శ్రీ విద్య నేర్చుకోమని నిర్దేశిస్తున్నది" అని నేను అనుకున్నాను. గురువు గారు నేర్పే మాడ్యూల్ 1 మరియు 2 క్లాసుల కోర్సు కోసం దరఖాస్తు చేసాను. గురువు గారి పిలుపు కోసం ఆసక్తిగా ఎదురుచూడటం ప్రారంభించాను.

నేను పీఠాన్ని సందర్శించి, శ్రీ గురు కరుణామయ, ఉషా అమ్మ, విశాల శ్రీ అమ్మలను కలిశాను. గురూజీతో మాట్లాడటం నిజంగా గొప్ప అనుభవం, నేను మనస్ఫూర్తిగా ఆయనను గురువుగా స్వీకరించి, నన్ను గురూజీకి పరిచయం చేసినందుకు దేవతలకు కృతజ్ఞతలు చెప్పుకున్నాను. నా మనసు ఆనందంతో, సంతోషంతో నిండిపోయింది. నేను ఈ మార్గంలో విజయం సాధించి శ్రీవిద్యను పొందినట్లయితే, నేను కూడా శ్రీవిద్యా వ్యాప్తికి నా వంతు బాధ్యతలను నిర్వర్తిస్తానని దేవతకు మానసికంగా వాగ్దానం చేసాను. నేను ఈ జ్ఞానాన్ని వ్యక్తిగత ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయనని మరియు నా అవసరాలను ప్రాథమికంగా మరియు పరిమితంగా ఉంచుకుంటానని ప్రతిజ్ఞ చేసాను.

2022వ సంవత్సరం నవంబర్ 11 నుండి నవంబర్ 14, తేదీలలో, సాధనా తరగతులు జరిగాయి. ఈ అవకాశం ఇచ్చినందుకు గురూజీకి మరియు నాకు తెలిసిన దేవుళ్లందరికీ ధన్యవాదాలు తెలిపాను. నేను నవంబర్ 14న గురూజీ నుండి దీక్షను స్వీకరించిన రోజున నా జపం ప్రారంభించాను, ఇది నా జీవితాన్ని ఒక మలుపు తిప్పింది.

శ్రీవిద్యా సాధన ప్రారంభించిన తర్వాత నా జీవితం సానుకూలంగా మారింది. ఇప్పుడు చాలా ప్రశాంతంగా మరియు సంతోషంగా ఉంది. ప్రతిరోజూ, నేను గురూజీ నాకు సూచించిన పనులను చేస్తాను. నేను గురూజీ మాటలను దేవత యొక్క ఆజ్ఞగా భావిస్తాను. నా జీవితంలో గురూజీ మరియు దేవత ఉండటం వల్ల నేను వ్యక్తిగత మరియు వృత్తిపరమైన సవాళ్లను సజావుగా నియంత్రించుకోగలిగాను. అనుకున్న ప్రకారం ఏదైనా జరగని ప్రతిసారీ, నేను నా ఉపాసన (ఆధ్యాత్మిక అభ్యాసం) సరిగ్గా చేస్తున్నానా? అని నన్ను నేను ప్రశ్నించుకుంటాను.

శ్రీవిద్యా సాధన కారణంగా ఇప్పుడు నాకు ప్రతిదీ మంచిగానే కనపడుతున్నది. పదోన్నతి పొందకపోయినా, ఇప్పుడున్న ఉద్యోగంలో ఉండిపోయినా సరే, నాకు బాధగా అనిపించడం లేదు. సమస్యలు ఎదురైనప్పుడు, నా తల్లి మరియు గురూజీ నా పక్షాన ఉన్నందున ఆ సమస్యలను నేను ధైర్యంగా ఎదుర్కోగలుగుతున్నాను. ఇది నా సంకల్ప శక్తిని మరియు విశ్వాసాన్ని పెంచింది. నేను గురూజీ ఇచ్చిన మంత్రాన్ని జపించడం ప్రారంభించినప్పటి నుండి, నా మనస్సు నిశ్చలంగా ఉంటున్నది. నేను సంతోషంగా ఉంటున్నాను. నా జీవితంలో ఖచ్చితంగా చాలా సవాళ్లు ఉన్నాయి, కానీ వాటిని నిర్వహించడానికి నేను మానసికంగా సన్నద్ధమవుతున్నాను. నేను అత్యంత చిత్తశుద్ధితో శ్రీ విద్యను అభ్యసిస్తూ గురూజీ చూపిన మార్గంలో నడవాలని కోరుకుంటున్నాను.

చివరగా, నా జీవితంలో కలిగిన ఈ సగుణాత్మక మార్పులకు కారణమైన శ్రీవిద్యా సాధన నాకు నేర్పిన గురూజీకి మరియు దైవిక తల్లికి నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.



# భక్త మార్కండేయ

పూర్వం మృకండుడు అనే ఒక మహర్షి ఉండేవాడు. ఆయన తపస్సులో నిశ్చలుడై ఉన్న సమయంలో శిలవలె కదలకుండా ఉండేవాడు. అడవిలోని జంతువులు తమ కండుయాన్ని (జంతువులు, దురద పోవడానికి తమ శరీరాన్ని రాళ్లకు రాపిడి చేస్తాయి) ఈ మహర్షి శరీరానికి రాపిడి చేస్తూ తీర్చుకునేవి. మృగముల కండుయాన్ని తీర్చినవాడు కాబట్టి ఆయనను మృకండు మహర్షి అని పిలిచేవారు.

మరుద్వతి అనే మహాసాధ్వి ఆయన భార్య. వారికి సంతానం లేకపోవడం కారణంగా, భార్యా భర్తలిద్దరూ వారణాసికి చేరుకుని, అక్కడ, రెండు లింగాలు ప్రతిష్ఠించి, శివుడు గురించి ఘోర తపస్సు చేస్తారు. మహాదేవుడు వీరి తపస్సుకి మెచ్చి ప్రత్యక్షమై, మృకండ మహర్షిని మరోమారు పరీక్ష చేయడానికి, "సద్గుణుడై, 16 ఏళ్ళు బ్రతికే పుత్రుడు కావాలా? లేక దుర్గుణుడైన చిరంజీవి కావాలా?" అని ప్రశ్నించగా మృకండు మహర్షి "సద్గుణుడైన 16 ఏళ్ళు బ్రతికే పుత్రుడు చాలు"అంటాడు. మహాదేవుడు సంతసించి ఆ విధంగానే వరం ప్రసాదించి అదృశ్యమౌతాడు.

ఒకసారి సప్త ఋషులు మృకండు మహర్షిని కలవడానికి వస్తారు. మృకండు మహర్షి పుత్రుడైన మార్కండేయుడు వారికి నమస్కరించినప్పుడు, వారు "దీర్ఘాయుష్మాన్!" భవ అని ఆశీర్వదిస్తారు. మహాదేవుడు ఇచ్చిన వరం ప్రకారం మార్కండేయుడు 16 సంవత్సరముల ఆయుష్షు వరకు మాత్రమే బ్రతుకుతాడు. కానీ సప్త ఋషులు "దీర్ఘాయుష్మాన్!" అని ఆశీర్వదించారు. దీని గురించి ఆలోచిస్తూ, బాధపడుతున్న మృకండు మహర్షికి, నారద మహర్షి "ఈశ్వరాజ్ఞ లేకుండా ఏమీ జరుగదు కనుక ధైర్యంగా ఉండు" అని ధైర్యం చెబుతాడు.

మార్కండేయుడు నిత్యము శివపూజ చేస్తూ, ఆ శివలింగం వద్దనే ఎక్కువ కాలం గడుపుతూ ఉన్నాడు.

16 సంవత్సరముల వయస్సు పూర్తి కాగానే, యమభటులు వచ్చి, మార్కండేయుని ప్రాణములు కొనిపోవుటకు ప్రయత్నించి, విఫలులై వెనుకకు తిరిగి వెళ్లిపోతారు. యముడే స్వయంగా వచ్చు సమయమునకు, మార్కండేయుడు అకుంఠిత భక్తితో శివారాధన చేస్తున్నాడు.

యముడు తన యమపాశాన్ని విసిరేటప్పటికి మార్కండేయుడు శివలింగాన్ని కౌగలించుకొని "శివా! మహాదేవా! కాపాడు!" అని మార్కండేయుడు అన్నవెంటనే శివలింగం నుంచి మహాదేవుడు ఉద్భవించి కాలరూపుడై యముడిపైకి వస్తాడు. దీన్ని చూసి యముడు భయపడిపోయి మహాదేవా క్షమించు కరుణించమంటాడు. శివుడు యముడ్ని క్షమించి మార్కండేయునికి చిరాయువును ప్రసాదిస్తాడు. ఆ విధంగా ఏకాగ్రతతో శివార్చన చేసిన మార్కండేయుడు చిరంజీవి అయ్యాడు.

నీతి – ఏకాగ్రతతో ఏ పని చేసినా, దాని ఫలితం వలన గ్రహ గతులు కూడా మారిపోతాయి.

# శ్లోకము

**ధ్యానమూలం గురోర్మూర్తిః పూజామూలం గురోర్పదం |**
**మంత్రమూలం గురోర్వాక్యం మోక్షమూలం గురోర్కృపా ||**

భావముః ధ్యానానికి మూలము గురువు కావున గురువును ధ్యానించవలెను. పూజకు మూలం గురువు కావున గురు చరణాలను పూజించవలెను. మంత్ర మూలం గరు వచనాలు కనుక, వాటిని ఆచరించవలెను. మోక్షానికి మూలం గురువు యొక్క కృప కనుక, సరైన గురువును ఆశ్రయించి, గురు కృప ద్వారా మోక్షప్రాప్తి సాధించవచ్చును.

# గురువాక్యం

భగవంతుని సేవకు వయస్సుతో నిమిత్తం లేదు. చిన్నవారైనా, పెద్దవారైనా, ఎవరైనా సరే, ఏకాగ్రతతో భగవంతుని సేవిస్తే, భగవంతుడు ప్రత్యక్షం అవుతాడు.

## శ్రీవిద్యా జ్ఞాన పీఠంలో శరన్నవరాత్రి ఉత్సవాలు









## శ్రీవిద్యా జ్ఞాన పీఠంలో శరన్నవరాత్రి ఉత్సవాలు















## శ్రీవిద్యా జ్ఞాన పీఠం అద్వర్యంలో అన్న ప్రసాద సేవ కార్యక్రమం
















## అమ్మవారి నిమజ్జనం చిత్రాలు









# నవంబరు నవంబరు నెలలో వచ్చే పండుగలు



నవంబరు 1 సంకట హర చతుర్థి
నవంబరు 9 విష్ణు ఏకాదశి
నవంబరు 10 ధన్వంతరీ జయంతి
నవంబరు 11 నరక చతుర్దశి
నవంబరు 12 దీపావళి
నవంబరు 13 కేదార వ్రతం
నవంబరు 14 కార్తీక స్నానారంభం, గోవర్ధన పూజ
నవంబరు 15 భగినీ హస్త భోజనం
నవంబరు 17 నాగుల చవితి
నవంబరు 22 యాజ్ఞ్యవల్క్య జయంతి
నవంబరు 23 బోధన ఏకాదశి, చిలుక ఏకాదశి
నవంబరు 24 క్షీరాబ్ది ద్వాదశి, క్షీరాబ్ది వ్రతము

# గురువాణి

కాల నిర్ణయ పట్టిక




శ్రీ శోభకృత్ నామ సంవత్సరం

# 2023

కలియుగాది 5124, శాలిశకం 1945

శరద్ ఋతువు **ఆశ్వయుజ మాసము**

## OCTOBER-NOVEMBER

| | | | | | |
|---|---|---|---|---|---|
| SUN<br>భాను (ఆది)<br>రాహు సా.4.30 ల 6.00<br>సా.దు. 4.25 ల 5.13 | ఆశ్వయుజ శుక్ల **15** ౨౨<br>పాడ్యమి రా.11.37<br>చిత్ర సా.6.26<br>అమృ ప.11.34ల 1.17<br>రా.వ.12.19ల 1.59 | **22** ౨౯<br>అష్టమి సా.5.23<br>ఉత్తరాషాఢ సా.5.15<br>అమృ ప.11.11 ల 12.42<br>రా.వ.8.59ల 10.29 | **29** ౬<br>బ.పాడ్యమి రా.12.25<br>అశ్విని ఉ.6.58<br>అమృ రా.1.37 ల 3.10<br>సా.వ.4.17 ల 5.50 | **5** ౧౩<br>అష్టమి రా.3.13<br>పుష్యమి ప.11.46<br>అమృ ఉ.6.33 వ<br>రా.వ.1.50ల 3.35 | **12** ౨౦<br>చతుర్దశి ప.1.53<br>స్వాతి రా.3.16<br>అమృ సా.5.55 ల 7.36<br>ఉ.వ. 7.46 ల 9.27 |
| MON<br>ఇందు (సోమ)<br>రాహు ఉ.7.30 ల 9.00<br>ప.దు. 12.24 ల 1.12<br>ప.దు. 2.46 ల 3.34 | **16** ౨౩<br>విదియ రా.12.09<br>స్వాతి రా.7.39<br>అమృ ప.10.24 ల 12.5<br>రా.వ.1.24 ల 3.3 | **23** ౩౦<br>నవమి ప.3.8<br>శ్రవణం ప.3.44<br>అమృ ఉ.5.59 ల 7.29<br>పునరమృ తె.4.24 ల 5.54<br>రా.వ.7.27 ల 8.57 | **30** ౭<br>విదియ రా.11.21<br>భరణి ఉ.6.17<br>అమృ రా.3.29ల 5.3<br>రా.వ.6.3 ల 7.38 | **6** ౧౪<br>నవమి తె.5.16<br>ఆశ్రేష ప.2.10<br>అమృప.12.23 ల 2.10<br>రా.వ.3.27 ల 5.13 | ● **13** ౨౧<br>అమావాస్య ప.2.22<br>విశాఖ తె.4.1<br>అమృ రా.6.56 ల8.35<br>ఉ.వ. 9.2 ల 10.41 |
| TUE<br>భౌమ(మంగళ)<br>రాహు ప.3.00 ల 4.30<br>ఉ.దు. 8.24 ల 9.12<br>రా.దు. 10.46 ల 11.36 | **17** ౨౪<br>తదియ రా.12.5<br>విశాఖ రా.8.19<br>అమృ ప.11.16 ల 12.55<br>రా.వ. 12.21ల 1.58 | **24** కార్తి ౧<br>దశమి ప.12.49<br>ధనిష్ఠ ప.2.8<br>అమృ తె.5.45 ల<br>రా.వ.8.49 ల 10.18 | **31** ౮<br>తదియ రా.10.47<br>రోహిణి పూర్తి<br>అమృరా.2.55 ల 4.32<br>రా.వ.10.3 ల 11.40 | **7** ౧౫<br>దశమి పూర్తి<br>మఘ సా.4.45<br>అమృ ప.2.4 ల 3.51<br>రా.వ.1.37 ల 3.23 | |
| WED<br>సౌమ్య(బుధ)<br>రాహు ప.12.00 ల 1.30<br>ప.దు. 11.36 ల 12.24 | **18** ౨౫<br>చవితి రా.11.37<br>అనూరాధ రా.8.34<br>అమృ ప.10.3 ల 11.40<br>రా.వ.2.5 ల 3.40 | **25** ౨<br>ఏకాదశి ప.10.25<br>శతభిషం ప.12.28<br>అమృ ఉ.7.14 వరకు<br>పునరమృ 3.22 ల 4.51<br>రా.వ.6.25 ల 7.55 | ఆశ్వయుజ బహుళ **1** ౯<br>చవితి రా.10.40<br>రోహిణి ఉ.6.12<br>అమృ రా.9.48 ల 11.27<br>ప.వ.11.57ల 1.35 | **8** ౧౬<br>దశమి ఉ.7.27<br>పుబ్బ రా.7.23<br>అమృ ప.12.16ల 2.2<br>రా.వ.3.19ల 5.5 | |
| THU<br>బృహస్పతి(గురు)<br>రాహు ప.1.30 ల 3.00<br>ప.దు. 10.00 ల 10.48<br>ప.దు. 2.48 ల 3.36 | **19** ౨౬<br>పంచమి రా.10.35<br>జ్యేష్ఠ రా.8.16<br>అమృ ప.11.33 ల 1.8<br>రా.వ. 4.2 ల 5.36 | **26** ౩<br>ద్వాదశి ఉ.8.2<br>త్రయోదశి తె.5.42<br>పూర్వాభాద్ర ప.10.49<br>అమృ తె.4.48 ల<br>రా.వ.7.48 ల 9.18 | **2** ౧౦<br>పంచమి రా.11.9<br>మృగశిర ఉ.6.52<br>అమృ రా.9.33 ల 11.14<br>ప.వ.3.40 ల 5.21 | **9** ౧౭<br>ఏకాదశి ప.9.32<br>ఉత్తర రా.9.52<br>అమృ ప.1.54 ల 3.40<br>వర్జ్యము లేదు | |
| FRI<br>భృగు (శుక్ర)<br>రాహు ప.10.30 ల 12.00<br>ఉ.దు.8.24 ల 9.12<br>పు.దు. 12.24 ల 1.12 | **20** ౨౭<br>షష్ఠి రా.9.12<br>మూల రా.7.36<br>అమృ ప.1.22 ల 2.56<br>రా.వ. 6.3 ల 7.36<br>తె.వ. 4.46 ల | **27** ౪<br>చతుర్దశి రా.3.38<br>ఉత్తరాభాద్ర ప.9.18<br>అమృ ఉ.6.17 వరకు<br>పునరమృ తె.5.43 ల<br>రా.వ.8.38 ల 10.9 | **3** ౧౧<br>షష్ఠి రా.12.3<br>ఆర్ద్ర ఉ.8.4<br>అమృతం లేదు<br>రా.వ.8.53ల 10.35 | **10** ౧౮<br>ద్వాదశి ప.11.21<br>హస్త రా.12.4<br>అమృ సా.5.31ల 7.16<br>ఉ.వ.7.2 ల 8.47 | |
| SAT<br>స్థిర (శని)<br>రాహు ఉ.9.00 ల 10.30<br>ఉ.దు. 6.00 ల 7.36 | **21** ౨౮<br>సప్తమి రా.7.25<br>పూర్వాషాఢ రా.6.33<br>అమృ ప.1.57 ల 3.29<br>ఉ.వ.6.18 వరకు<br>రా.వ.2.6ల 3.37 | ○ **28** ౫<br>m పూర్ణిమ రా.1.50<br>రేవతి ఉ.7.59<br>అమృ ఉ.7.13 వరకు<br>పునరమృ రా.12.3 ల 1.34<br>రా.వ.3.6 ల 4.38 | **4** ౧౨<br>సప్తమి రా.1.25<br>పునర్వసు ప.9.43<br>అమృఉ.7.8 ల 8.51<br>పునరమృ తె.4.49 ల<br>రా.వ.6.24 ల 8.8 | **11** ౧౯<br>త్రయోదశి ప.12.50<br>చిత్ర రా.1.51<br>అమృ రా.6.57 ల 8.40<br>ఉ.వ. 8.39 ల 10.22 |  |

**పండుగలు**

**అక్టోబరు**

15 శ్రీ శారదా శరన్నవరాత్రులు
18 తులా సంక్రమణం ప.3.9
20 సరస్వతీ పూజ
22 దుర్గాష్టమి
23 మహానవమి
**24 విజయదశమి**
25 సర్వ ఏకాదశీ, స్వాతికార్తె ఉ.7.45
28 చంద్రగ్రహణంరా.గం.1.6 నుండి 2.24 వరకు
31 అట్లతద్దె

**నవంబరు**

1 సంకటహర చతుర్థి
7 విశాఖకార్తె ప.2.45
9 విష్ణు ఏకాదశి
10 ధన్వంతరీ జయంతి
11 మాస శివరాత్రి శని త్రయోదశి యమదీప దానము నరక చతుర్దశి
12 దీపావళి,సర్వ అమావాస్య
13 ఆకాశ దీపారంభం కేదారవ్రతం



శ్రీ శోభకృత్ నామ సంవత్సరం

# 2023

కలియుగాది 5124, శాలిశకం 1945

శరదృతువు

## కార్తీక మాసము

## NOVEMBER-DECEMBER

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN**<br>భాను (ఆది)<br>రాహు సా.4.30 ల 6.00<br>సా.దు. 4.25 ల 5.13 | నవంబరు<br>14 కార్తీక మాసం ప్రారంభం<br>15 యమ విదియ<br>భగినీహస్తభోజనం<br>17 వృశ్చిక సంక్రమణం ప.12.38<br>17 నాగుల చవితి | **19** ౨౭<br>షష్ఠి ఉ.7.49 సప్తమి తె.5.39<br>శ్రవణం రా.11.54<br>అమృ ప.2.8 ల 3.38<br>ఉ.వ. 6.38 వరకు<br>రా.వ.3.37 ల 5.7 | **26** ౪<br>చతుర్దశీ ప.3.11<br>భరణి వ.2.12<br>అమృ ప.9.31 ల 11.4<br>రా.వ. 2.0 ల 3.35 | **3** ౧౧<br>షష్ఠి సా.6.23<br>ఆశ్రేష రా.9.24<br>అమృ రా.7.38 ల 9.24<br>ఉ.వ.9.6 ల 10.51 | **10** ౧౮<br>త్రయోదశీ తె.5.46<br>స్వాతి ప.10.41<br>అమృ రా.2.28 ల 4.8<br>సా.వ. 4.30 ల 6.9 |
| **MON**<br>ఇందు (సోమ)<br>రాహు ఉ.7.30 ల 9.00<br>ప.దు. 12.24 ల 1.12<br>ప.దు. 2.46 ల 3.34 |  | **20** ౨౮<br>అష్టమి రా.3.19<br>ధనిష్ఠ రా.10.18<br>అమృ ప.12.35 ల 2.4<br>తె.వ. 4.59 ల 6.28 | ○ **27** ౫<br>పూర్ణిమ ప.2.10<br>కృత్తిక ప.1.49<br>అమృ ప.11.27 ల 1.1<br>తె.వ.5.51 ల | **4** ౧౨<br>సప్తమి రా.8.28<br>మఘ రా.11.57<br>అమృ రా.9.16 ల 11.2<br>ప.వ. 10.39 ల 12.25 | **11** ౧౯<br>చతుర్దశీ తె.5.49<br>విశాఖ ప.11.38<br>అమృ రా.1.28 ల 3.5<br>ప.వ.3.42 ల 5.19 |
| **TUE**<br>భౌమ(మంగళ)<br>రాహు ప.3.00 ల 4.30<br>ఉ.దు. 8.24 ల 9.12<br>రా.దు. 10.46 ల 11.36 | **14** ౨౨<br>కార్తీకశుక్ల పాడ్యమి ప.2.23<br>అనూరాధ తె.4.23<br>అమృ సా.5.49 ల 7.26<br>ఉ.వ. 8.4 ల 9.42 | **21** ౨౯<br>నవమి రా.12.54<br>శతభిషం రా.8.37<br>అమృ ప.1.54 ల 3.23<br>రా.వ.2.34 ల 4.3 | **28** ౬<br>బ.పాడ్యమి ప.1.39<br>రోహిణి ప.1.54<br>అమృ ప.10.40 ల 12.16<br>పునరమృ రా.4.31 ల 6.09<br>ఉ.వ.7.27వ రావ 6.41ల8.19 | **5** ౧౩<br>అష్టమి రా.10.40<br>పుబ్బ రా.2.37<br>అమృ రా.7.29 ల 9.16<br>ఉ.వ. 8.49 ల 10.36 | ● **12** ౨౦<br>1 అమావాస్య తె.5.14<br>అనూరాధ ప.12.4<br>అమృ రా.3.13 ల 4.49<br>సా.వ. 5.39 ల 7.15 |
| **WED**<br>సౌమ్య(బుధ)<br>రాహు ప.12.00 ల 1.30<br>ప.దు. 11.36 ల 12.24 | **15** ౨౩<br>విదియ ప.1.52<br>జ్యేష్ఠ తె.4.11<br>అమృ రా.7.26 ల 9.1<br>ఉ.వ. 9.55 ల 11.30 | **22** ౩౦<br>దశమి రా.10.33<br>పూర్వాభాద్ర రా.6.57<br>అమృ ప.11.30 ల 12.59<br>రా.వ.3.55 ల 5.25 | **29** ౭<br>విదియ ప.1.39<br>మృగశిర ప.2.30<br>అమృ తె.5.6 ల 6.46<br>రా.వ.11.15 ల 12.56 | **6** ౧౪<br>నవమి రా.12.48<br>ఉత్తర తె.5.11<br>అమృ రా.9.11 ల 10.58<br>ప.వ.10.34 ల 12.21 | **పండుగలు**<br>14 గోవర్ధన పూజ<br>15 భగినీ హస్త భోజనము<br>20 అనూరాధకార్తె రా.7.41<br>22 యాజ్ఞవల్క్య జయంతి<br>23 బోధన ఏకాదశి, చిలుక ఏకాదశి<br>24 క్షీరాబ్ధి ద్వాదశి, క్షీరాబ్ధి వ్రతము<br>30 జ్యేష్ఠకార్తె రా.10.48<br>డిసెంబరు<br>8 ముక్కోటి ఏకాదశి ఉత్థాన ఏకాదశి<br>11 మాస శివరాత్రి<br>12 సర్వ అమావాస్య |
| **THU**<br>బృహస్పతి(గురు)<br>రాహు ప.1.30 ల 3.00<br>ప.దు. 10.00 ల 10.48<br>పు.దు. 2.48 ల 3.36 | **16** ౨౪<br>తదియ ప.12.54<br>మూల రా.3.38<br>అమృ రా.9.22 ల 10.56<br>ప.వ.11.59ల 1.33<br>రా.వ.2.4 ల 3.38 | **23** మార్గ ౧<br>ఏకాదశీ రా.8.21<br>ఉత్తరాభాద్ర సా.5.25<br>అమృ 12.54 ల 2.24<br>రా.వ.4.43 ల 6.14 | **30** ౮<br>తదియ ప.2.7<br>ఆర్ద్ర ప.3.32<br>అమృ ఉ.6.46 వరకు<br>రా.వ.4.18 ల 6.00 | **7** ౧౫<br>దశమి రా.2.42<br>హస్త పూర్తి<br>అమృ రా.12.48 ల 2.33<br>ప.వ. 2.20 ల 4.5 | |
| **FRI**<br>భృగు (శుక్ర)<br>రాహు ప.10.30 ల 12.00<br>ఉ.దు.8.24 ల 9.12<br>పు.దు. 12.24 ల 1.12 | **17** ౨౫<br>చవితి ప.11.31<br>పూర్వాషాఢ రా.2.37<br>అమృ రా.10.0 ల 11.32<br>ప.వ.12.49 ల 2.21 | **24** ౨<br>ద్వాదశీ సా.6.19<br>రేవతి సా.4.3<br>అమృ ప.1.46 ల 3.17<br>వర్జ్యము లేదు | కార్తీక బహుళ **1** ౯<br>చవితి ప.3.7<br>పునర్వసు సా.5.6<br>అమృ ప.2.31 ల 4.13<br>రా.వ.1.45 ల 3.28 | **8** ౧౬<br>ఏకాదశీ రా.4.12<br>హస్త ఉ.7.22<br>అమృ రా.2.20 ల 4.3<br>ప.వ.3.59 ల 5.42 | |
| **SAT**<br>స్థిర (శని)<br>రాహు ఉ.9.00 ల 10.30<br>ఉ.దు. 6.00 ల 7.36 | **18** ౨౬<br>పంచమి ప.9.49<br>ఉత్తరాషాఢ రా.1.24<br>అమృ రా.7.18 ల 8.49<br>ప.వ. 10.12 ల 11.43<br>తె.వ.5.8 ల 6.38 | **25** ౩<br>త్రయోదశీ సా.4.35<br>అశ్విని ప.2.57<br>అమృ ఉ.8.5 ల 9.36<br>ప.వ.11.8 ల 12.39<br>రా.వ.12.14 ల 1.47 | **2** ౧౦<br>పంచమి సా.4.33<br>పుష్యమి రా.7.4<br>అమృ ప.12.7 ల 1.51<br>వర్జ్యము లేదు | **9** ౧౭<br>ద్వాదశీ తె.5.18<br>చిత్ర ప.9.15<br>అమృ రా.1.20 ల 3.2<br>ప.వ.3.10ల 4.52 |  |



guruvaani

**Srividya Learning Centre**
#69, 6th Cross Street,
Girinagar Phase I, Bengaluru,
KA 560085, India.

srimeru999@gmail.com
+91 8088256632
www.srimeru.org

Guruvaani is a Digital monthly newsletter published in English & Telugu by Srividya Learning Centre.